కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 17, మే 2024 16 పేజీలు

## రైల్వే లైన్ భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణానికి భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను అదేశించారు.



పట్టించుకోని అధికారులు

2 లో..

## తీగల వంతెన రహదారిపై
# ఎండిపోతున్న మొక్కలు

మానకొండూరు, ప్రభాత వార్త: మానకొండూరు మండలంలోని సదాశివపల్లి చౌరస్తా నుండి తీగల వంతెన వరకు జాతీయ ప్రధాన రహదారి పై ఉన్న మొక్కలకు నీళ్ళు లేక ఎండిపోతున్న కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. సదాశివపల్లి కరీంనగర్ మానేరు పై తీగల వంతెనను నిర్మించిన విషయం తెలిసిందే.

2 లో..



16లో...

## రైతులు అధిక లాభాలు
# సాధించాలి

- సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలి - కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: వ్యవసాయ రంగంలో రోజురోజుకు వస్తున్న అధునాతన పద్ధతులపై వ్యవసాయ శాస్త్ర వేత్తలు, అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అధిక దిగుబడులు, మంచి లాభాలు సాధించేలా వారికి తర్ఫీదు ఇవ్వాలని పేర్కొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని ఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుంచి వచ్చిన టార్చ్‌ను గురువారం కరీంనగర్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ శాస్త్ర వేత్తలు, వ్యవసాయ అధికారులకు అందజేశారు.

## మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను
# మట్టు పెడుతున్నారు

ఆజాద్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త : మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను దొరకపట్టి చంపుతున్నారని బూటకపు ఎన్‌కౌంటర్‌లను నిజమైన ఎన్‌కౌంటర్‌లుగా చిత్రీకరిస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆపరేషన్ కగార్ దాడి విప్లవ ప్రతిఘాతుక సూరజ్‌ఖండ్ వ్యూహాత్మక దాడిలో భాగమేనని భద్రాద్రికొత్తగూడెం -అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరిట గురువారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టుల నిర్మూలన పేరుతో మారణ హోమం సృష్టిస్తూ గత మూడున్నర నెలలో 103 మందిని మట్టు పెట్టారని, వారిలో 60 మంది వరకు ఆదివాసీల మహిళలు, పిల్లలు, వృద్ధులు ఉన్నారని ఆరోపించారు. మావోయిస్టుల నిర్మూలనలో భాగంగా ఈ హత్యలు జరిగాయని అన్నారు.



## పిడుగుపాటుతో వేరు వేరు ప్రదేశాల్లో
# ఇద్దరు మృతి

2లో...

కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబీకులు



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త: పిడుగు పడి రైతు మృతి చెందిన ఘటన తంగళ్ళపల్లి మండలం ఇందిరానగర్ గ్రామంలోని భరత్ నగర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం నుంచి ఉరుములతో కూడిన వర్షం కురిసింది.

పరామర్శించిన పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి



వేములవాడ రూరల్, ప్రభాత వార్త: పిడుగుపాటుతో ఒకరు మృతి చెందిన సంఘటన వేములవాడ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వేములవాడ మున్సిపల్ పరిధీలోని శాత్రాజుపల్లిలో పిడుగుపాటుతో కంబల్ల శ్రీనివాస్ (30) అనే వ్యక్తి మృతి చెందాడు.

# మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను మట్టు పెడుతున్నారు

మొదటి పేజి తరువాయి..

మావోయిస్టుల నిర్మూలనలో భాగంగా ఈ హత్యలు జరిగాయని అన్నారు. ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో నివసించేఆదివాసీ ప్రజలపై, గ్రామాలపై డ్రోన్‌ల ద్వారా బాంబు దాడులు చేస్తూ అమాయకులపై అధర్మయుద్ధం చేస్తున్నారని అన్నారు. ఈ బాంబుదాడులతో ఆదివాసీ ప్రజలు భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారని అమాయక ఆదివాసీలపై పెరుగుతున్న బాంబుదాడులను నిలిపివేయాలని అన్నారు. గెరిల్లా దళాలలో పనిచేస్తున్న కార్యకర్తల కుటుంబాలపై పోలీసులు తీవ్రమైన ఒత్తిడి పెంచుతూ వారిని లొంగదీసుకోవడానికి కోవర్టులుగా మార్చుకోవడానికి అత్యంత మోసపూరిత కుట్రలకు పాల్పడుతూ ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. తుపాకులు, డబ్బులతో పారిపై వచ్చి తమ వద్ద సరెండర్ కావాలని చెప్తున్నారు. రాష్ట్రాలలో ఆదివాసీ ముఖ్యమంత్రులు ఉన్నప్పటికి ఆదివాసీలకు న్యాయం జరగడం లేదని, ఎటువంటి పరిస్థితులలో నిస్సాయులు అయిన ఆదివాసీ ప్రజల వెంట మేమున్నామంటూ దేశం గొంతెత్తి నినాదించాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. కగార్‌దాడికి వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజలపై తప్పుడు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పోరాడాలని పిలుపునిచ్చారు. మావోయిస్టు పార్టీ నిర్మూలన పేరుతో బస్తార్‌లో ఆదివాసీలపై జరుగుతున్న దాడిని ఖండించండి ... దేశవ్యాప్తంగా పోరాడుతున్న ప్రజలకు అండగా నిలుస్తూ తమ సంఘీభావ ఉద్యమాలను నిర్మించాల్సిందిగా ధార్మిక కర్షక విద్యార్థి, మేధావి మహిళా సంఘాలకు పిలుపునిస్తూ నూతన ప్రజాస్వామిక విప్లవానికై పోరాడాలని ఆజాద్ పేరిట పత్రికలకు విడుదలైన లేఖలో పేర్కొని ఉంది.

# రైల్వే లైన్ భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

మొదటి పేజి తరువాయి..

భూసేకరణ సేకరణ పనులపై సమీకృత కలెక్టర్‌లో అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తపల్లి మనోహరాబాద్ నిర్మాణానికి జిల్లాలోని వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ, అనుపురం, కొడుముంజ, నాంపల్లి లో భూసేకరణ పనులు ఇంకా చేయాల్సి ఉందని తెలిపారు. అయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డిఎవో బాలమణి, రైల్వే శాఖ సీఈ సిరిసిల్ల ఆర్డీవో రమేష్, ఏడి శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలతో భాగస్వామ్యమై డెంగ్యూను నివారిద్దాం

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్‌కుమార్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సమాజంతో భాగస్వామ్యమై డెంగ్యూ వ్యాధిని నివారించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యాధి నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో డెంగ్యూ ర్యాలీ కార్యక్రమాన్ని పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించారు. ప్రజలు డెంగ్యూ వ్యాధిపై అవగాహన పెంపొందించుకొని వ్యాధి నివారణలో భాగస్వామ్యం కావాలని కోరారు. సమాజంతో భాగస్వామ్యమై డెంగ్యూను నివారిద్దామనే థీమ్‌తో ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వద్ద వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించి, దోమలను నియంత్రించాలని, తద్వారా ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. అనంతరం డెంగ్యూ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి లక్షణాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి, వైద్య అధికారి డాక్టర్ మమత, రాఘవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంఎల్‌హెచ్‌పిలు




ఉమా మహేశ్వర్, టి.రాజేశం, ఎన్‌సిడి నోడల్ సూపర్ వైజర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

# తీగల వంతెన రహదారిపై ఎండిపోతున్న మొక్కలు

మొదటి పేజి తరువాయి..

తీగల వంతెన పై పర్యాటకులు ఆహ్లాదకరంగా ఉండే విధంగా జాతీయ ప్రధాన రహదారిపై లక్షల రూపాయలు వెచ్చించి కరీంనగర్ మున్సిపల్, సుడా పరిధిలో మొక్కలను ఏర్పాటు చేసి పచ్చదనంతో పలువురిని ఆకట్టుకునే విధంగా ఉండేవి. తీగల వంతెన నుండి సదాశివ పల్లి చౌరస్తా వరకు వివిధ రకాల వందలాది మొక్కలను ఏర్పాటు చేశారు. మొక్కలకు నీరు పోయకపోవడంతో ఎండిపోతున్న మొక్కలను చూసి పర్యటకులు అధికారుల తీరును చూసి నవ్వుకుంటున్నారని అన్నారు. అంతేకాకుండా రహదారిపై మొక్కల మధ్యలో చెత్తాచెదారం తో పర్యాటకులకు దర్శనమిస్తున్నాయి. జిల్లా అధికారులు స్పందించి ఎండిపోతున్న మొక్కలకు నీరు పోసి మొక్కలను బ్రతికించాలని, అలాగే చెత్తాచెదారాన్ని తొలగించాలని అధికారులను పర్యటకులు కోరుతున్నారు.



# 'డెంగ్యూ' పై అవగాహన ర్యాలీ

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరీష్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో భాగస్వామ్యమై డెంగ్యూను నివారించండి అనే నినాదంతో డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దాం, డెంగ్యూ వ్యాధి వ్యాధికారక టైగర్ మస్కిటో అనే దోమ ఆరోగ్య వంతులను కుట్టినప్పుడు డెంగ్యూ వ్యాధి వస్తుందని ఈ దోమ పగటి పూట కుదుతుందాని తెలిపారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు వివరిస్తూ హఠత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరం, విపరీతమైన తలనొప్పి, వికారం, వాంతులు, కీళ్ళు, కండరాలు నొప్పులు, కన్నుగుడ్డు వెనుక భాగంలో విపరీతమైన నొప్పి, ఎముకలు విరుగుతున్నాయా అన్నంత నొప్పి ఆకలి తగ్గిపోవడం శరీరంపై దద్దుర్లు మొదలైన లక్షణాలు ఏర్పాడతాయన్నారు. ఈ వ్యాధి రాకుండా సమాజంలో ప్రజలు ముఖ్య పాత్ర వహించాలన్నారు. దోమలు పుట్టకుండా, పుట్టినచో కుట్టకుండా చూసుకోవాలన్నారు. దోమల నివారణ కొరకు వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. ప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే పాటిద్దాం డెంగ్యూని తిరిమి కొడదామని అన్నారు. ప్రజలకు అవగాహన వచ్చినప్పుడే వ్యాధులను నివారించడం చాలా సులభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ విజయభాస్కర్, పీహెచ్ఎల్ హేమలత, ఎంపిహెచ్ఏ ఓ కృపాకర్, ఫార్మసిస్ట్ ఉదయ్ ప్రసాద్ నర్సింగ్, అధికారులు రాజేందర్, మౌనిక, ఎంపిహెచ్ ఎస్ సుశీల, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, రఫీ, ఏఎన్ఎంలు లలిత, శారద, ఆశాల వర్కర్‌లు పాల్గొన్నారు.




# రైతులు అధిక లాభాలు సాధించాలి

మొదటి పేజి తరువాయి..



అధిక దిగుబడులు, మంచి లాభాలు సాధించేలా వారికి తర్ఫీదు ఇవ్వాలని పేర్కొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని ఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుంచి వచ్చిన టార్చ్‌ను గురువారం కరీంనగర్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ప్రారంభమై 50 సంవత్సరాలు అవుతున్నదని పేర్కొఅన్నారు. ఈ మేరకు స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని ఢిల్లీ నుంచి వచ్చిన టార్చ్‌ను అధికారుల పరిశీలన కోసం వివిధ జిల్లాలకు తీసుకెళ్తున్నారని తెలిపారు. శాస్త్రవేత్తలు, అధికారులు సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రోత్సహించాలని సూచించారు. ఈ పద్ధతి వల్ల కలిగే లాభాలను వివరించాలని పేర్కొన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు పంటల సాగులో సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, కేవీకే ప్రధాన కార్యదర్శి విజయ్ గోపాల్ రెడ్డి, కేవీకే సీనియర్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్ రావు, ఏడీఏ రణదీర్ రెడ్డి, శాస్త్రవేత్తలు ప్రభాకర్, ప్రశాంతి, విజయ్, వేణుగోపాల్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో వేరు వేరు ప్రదేశాల్లో ఇద్దరు మృతి

మొదటి పేజి తరువాయి..



వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలో పిడుగుపాటుతో కంబల్ల శ్రీనివాస్ (30) అనే వ్యక్తి మృతి చెందాడు. మరో నలుగురికి గాయాలు అయ్యాయి. స్థానికులు గాయాల పాలైన వారిని వేములవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

**పరామర్శించిన పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి...** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలో పిడుగుపాటుతో కంబల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి లు గురువారం పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ప్రభుత్వం వెంటనే వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

**తంగళ్ళపల్లిలో...**

**కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబీకులు ..** స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం నుంచి ఉరుములతో కూడిన వర్షం కురిసింది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన రుద్రారపు చంద్రయ్య అనే రైతు తన పొలం వద్ద పొలం పనులు చేసుకుంటుండగా, పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. చంద్రయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చంద్రయ్య కుటుంబీకులు కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు. మృతునికి భార్య కళావతి, ముగ్గురు కూతుర్లు, కొడుకు ఉన్నారు. ఈ నిరుపేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి పిప్పెర శేఖర్ రాజీనామా

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, బీసీ సెల్ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు పిప్పెర శేఖర్ గురువారం రోజున ఆ పార్టీని వీడారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాల వలన బీఆర్ఎస్ పార్టీకి, పార్టీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఏ పార్టీలో చేరేది మరియు భవిష్యత్తు కార్యాచరణ గూర్చి త్వరలోనే ప్రకటిస్తానని అన్నారు.

# సురక్షితమైన రేపటి కోసం మన అందరి భాగస్వామ్యం

మన అందరి భాగస్వామ్యంతోనే సురక్షితమైన రేపటి రోజులు సాధ్యం

జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా.పి.శ్రీధర్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో జిల్లాలో జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.గురువారం స్థానిక మోతెవాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన ర్యాలీని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా.పుప్పాల శ్రీధర్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన దేశంలో 2010 నుండి ప్రతి సంవత్సరం మే 16 తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం డెంగ్యూ వ్యాధి గూర్చి ప్రజల్లో అవగాహన పెంచుతుందని,నివారణకు ప్రోత్సహిస్తుంది.డెంగ్యూ వ్యాధి యొక్క ప్రభావం ప్రజలపై పడకుండా కాపాడుతుందని తెలిపారు. భారతదేశంలో పెరుగుతున్న డెంగ్యూ సమస్యను పరిష్కరించడం దీని ప్రాథమిక లక్ష్యం.ప్రజల అవగాహన,నివారణ చర్యలను ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది.ఈ వ్యాధి వైరస్‌ను ఎడిస్ ఈజిప్టై అనే ఆడ దోమ ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చేస్తుందని అందువల్ల వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో దోమల నియంత్రణ అతి ముఖ్యమని,ఇది వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్రవర్తించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.దోమలు నిల్వ



ఉన్న నీటిలో గుడ్లు పెడతాయని, అవి 7 నుండి 14 రోజుల్లో వృద్ధి చెందుతాయని,వారానికి ఒకసారి ఇంటి పరిసరాల్లో నీటిని ఖాళీ చేసి శుభ్రపరచాలని,ఇంటితో పాటు పరిసరాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని,ఒంటి నిండా దుస్తులు ధరించాలని,దోమ తెరలు వాడాలని,మస్కిటో కాయిల్స్ వాడాలని అన్నారు.వీటి లక్షణాలు తలనొప్పి,జ్వరం,నడువలేని పరిస్థితి, చర్మంపై దద్దుర్లు వచ్చిన వెంటనే డాక్టర్లను వెంటనే సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డా.ఎన్.శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు డా.సమియుద్దీన్, డా.జైపాల్‌రెడ్డి, వైద్యాధికారులు డా.సంతోష్,డా. స్వాతిలక్ష్మణ్ ,డా.చైతన్యరాణి,జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రాజెక్టు అధికారి టి.స్వామి,జిల్లా ఎపిడమాలజిస్ట్, వంశీకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ అవారి శ్రీధర్,హెచ్ఈ భూమేశ్వర్, సూపర్వైజర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది,సృజన్,వేణు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,సిబ్బంది పాల్గొన్నారు.

## రిమాండ్‌కు తరలింపు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

గుంజపడుగు గ్రామంలో ప్రహరీ గోడ విషయంలో బుధవారం జరిగిన గొడవలో పస్తం శారద పిర్యాదు మేరకు గుంజపడుగు గ్రామానికి చెందిన కళ్లెం తిరుపతి,కళ్లెం తిరుమలేష్ ఇతరులపై కేసు నమోగు చేయగా కేసు దర్యాప్తులో భాగంగా నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గొల్లపల్లి ఎస్సై సూచించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ 13వ వార్డు బిఆర్ఎస్ నాయకుల మెయిన్ అలీ గుండె పోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మాజీ మైనార్టీ అధ్యక్షులు అమీన్ భాయ్,ఖలేం,ఇబ్రహీం,జావేద్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై బిఆర్ఎస్ మొసలి కన్నీరు

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

*చందుర్తి, ప్రభాతవార్త.*



రైతులపై బిఆర్ఎస్ పార్టీ వారు మొసలి కన్నీరు కారుస్తున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రైతుల కోసం ఆలోచించిన పాపాన పోలేదని అన్నారు. బిఆర్ఎస్ వారు నేడు రైతుల కోసం దీక్షలు చేస్తున్నది రైతులపై మొసలి కన్నీరు కోసమే అన్నారు. రైతులపై వారికి కపట ప్రేమ తప్ప మరేమీ లేదని అన్నారు. 10 సంవత్సరాలు పరిపాలన చేసిన కెసిఆర్ వరి వేస్తే ఉరే అన్నారని అన్నారు. గతంలో అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పది వేల పరిహారం ఇస్తామని చెప్పి మోసం చేశారని గుర్తు చేశారు. రైతులు ఇబ్బందులు పడితే పట్టించుకోని వారు అధికారం పోయాక రైతుల కోసం మాట్లాడటంలో అంతర్యమేమిటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు లబ్ధి చెందే అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు రాష్ట్రంలో మన ప్రభుత్వానికి అధికారమిచ్చాక గత పాలకులు రాష్ట్రాన్ని ఆరు లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిన ప్రజా సంక్షేమాన్ని కొనసాగిస్తూ ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. రైతులకు రైతు బంధు ఖాతాలో జమా చేశామని, పెన్షన్లు కూడాప్రతి నెల ఇస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు ఇస్తున్నామని అన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో మూడోస్థానానికి పరిమితమవుతున్న బిఆర్ఎస్ పార్టీ వారు తమ ఉనికి కోసం మాట్లాడుతున్నారని అన్నారు. కెటిఆర్ ధాన్యం కొనుగోలు చేయడం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. మీకు లెక్కలు కావాలంటే ట్విట్టర్‌లో కూడా పంపిస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో మే 15 వరకు 86,364 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మే 15 వరకు 1,90,948 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని అన్నారు. మీ కంటే ఇప్పటి వరకు మేము లక్ష మెట్రిక్ టన్నులు ఎక్కువ కొనుగోలు చేశామని గుర్తు చేశారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను నిలువు దోపిడీ చేసిన మాట వాస్తవం కాదా అని అన్నారు. ఈ సారి మా ప్రభుత్వం ఏ విధంగా కొనుగోలు చేస్తున్నామో రైతులు అందరికీ తెలుసు ఇది మా ప్రభుత్వానికి రైతులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. గత ఎన్నికల్లో చెప్పినట్లుగానే వచ్చే వర్షాకాలం పంటకి రైతులకు 500 బోనస్ ఇస్తామని అన్నారు. ఆగస్టు 15 వరకు రైతులకు రెండు లక్ష రుణ మాఫీ చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిరుణ మాఫీపై సాధ్యాసాధ్యాలను ఇతర రాష్ట్రాలకు వెళ్లి పరిశీలించాలని సూచించారని అన్నారు. త్వరలోనే రైతుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసా _మని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాడని అన్నారు. మీరు చేసే దీక్షలను చూస్తుంటే రైతులపై కల్లబొల్లి ప్రేమ వలకబోస్తున్నారని, మరో వైపు బిజెపి ఎంపీ లక్ష్మణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతుందని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ ఆర్థిక సంక్షోభానికి కారణం మీ బిజెపి దోస్త్ బిఆర్ఎస్ వారే కదా అన్నారు. రాష్ట్రంలో నిజంగానే ఆర్థిక సంక్షోభం తలెత్తితే కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆదుకోవాల్సింది పోయి మీరు చేసే విమర్శలు బట్టి చూస్తే రాష్ట్రంపై మీకు ఏ మాత్రం ప్రేమ లేదనిపిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రైతన్నకి ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ముందుకు పోతున్నామని అన్నారు. వర్షానికి తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులపై మీరు చూపిస్తున్న కపట ప్రేమను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్టె ప్రభాకర్, దారం చంద్రం, లింగంపల్లి అజయ్ తదితరులున్నారు.

## పిడుగుపడి ఆవు,దూడ మృతి

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*




పిడుగుపడి ఆవు దూడ మృతి చెందిన ఘటన మండలంలోని పర్లపల్లిలో చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన ఎనుగుల మల్లయ్య అనే రైతు తన పాడి ఆవు దూడను వ్యవసాయ బావి వద్ద చెట్లనీడన కట్టేశాడు. గురువారం సాయంత్రం ఆకస్మాతుగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు అధికమై ఆవు.దూడ ఉన్న చోట భారీ శబ్దంతో పిడుగుపడింది. మల్లయ్య బావి వద్దకు వచ్చి చూడగా ఆవు దూడ మృతి చెందింది.తనకుటుంబానికి జీవనాధారంగా ఉన్న సుమారు లక్ష ఇరవై ఐదు వేల రూపాయల విలువ గల ఆవు,దూడ మృతి చెందిదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ రావ రాజు మాట్లాడుతూ నిరుపేద రైతు ఎనుగులమల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## రైతన్నకు రూ.500 బోనస్ ధర చెల్లించాలని నిరసన

*వేములవాడ, ప్రభాతవార్త.*

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పంటకు 500 రూపాయల బోనస్ వెంటనే ఇవ్వాలని వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో నిరసన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవ రెడ్డిలు మాట్లాడుతూ రైతన్న పండించిన పంటకు 500 బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. మండల పార్టీల అధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, సహకార సంఘాల అధ్యక్షులు ఏనుగు తిరుపతి రెడ్డి, బండ నర్సయ్య యాదవ్, రామోహన్ రావు, ఎంపిపి చంద్రయ్య గౌడ్, కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాన్లు, బైరగోని రమేష్, కమలాకర్ రెడ్డి, చీటి రాధాకిషన్ రావు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రుద్రంగి గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగరాజం, చీటి సంధ్యారాణి, నరాల దేవేందర్, శ్రీనివాస్, గజ్జల రమేష్, సయ్యద్ బాబా, లిక్కిడి మహేందర్, సందీప్, అఫ్రోజ్ తదితరులున్నారు.



## పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

*వేములవాడ రూరల్, ప్రభాత వార్త:*

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో అత్యధిక జీపిఏ సాధించిన జోగం సహస్ర (9.5), దాసరి ధనలక్ష్మి (9.0), మొర్రి వెన్నల (9.0) లను గురువారం రోమా లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ రోమల ప్రవీణ్ కుమార్, రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వకులభరణం శ్రీనివాస్, మాజీ విద్యా కమిటి చైర్మన్ పాలకుర్తి పరశురాములు, సంస్థ సభ్యులు సామల్ల కమలాకర్, రోమల తిరుపతి, స్వామి, దుబ్బయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలలో చేర్పించండి ఉచిత విద్యను పొందండి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మీ పిల్లలను చేర్పించాలని, నాణ్యమైన ఉచిత విద్యను పొందాలని కోరుతూ కళాశాల అధ్యాపకులు ఇంటింటికి వెళ్లి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిందం రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని, ప్రభుత్వ కళాశాలలో అభ్యసిస్తే రెండు సంవత్సరాల ఉచిత విద్యతో పాటూ రాబోయే రోజుల్లో ఇంజనీరింగ్, ఇతర టెక్నికల్ కోర్సులో పూర్తి రియంబర్స్‌మెంట్‌తో పాటూ ఆ కోర్స్ పూర్తిగా ఉచితంగా అందించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు శ్రీనివాస్, వంశీకష్ణ, శిరీష్, సాయికృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యయత్నానికి పాల్పడిన యువకుని మృతి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన ఇందూరి నరసింహచారి (25)అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 14 మంగళవారం సాయంత్రం రాంనగర్ శివారు ప్రాంతంలో యాసిడ్ తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నం చేశారు. గమనించిన వారు స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్సనందించగా, మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ద్వారకమాయి ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం నరసింహచారి మృతి చెందాడు. మృతుడి తండ్రి వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

## లైసెన్స్ లేకుండా మందుల అమ్మిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమాన

కోరుట్ల, ప్రభాతవార్త

లైసెన్స్ లేకుండా మందులు నిల్వ చేసి అమ్మిన పట్టణానికి చెందిన పి.రామ్మోహన్ అనే వ్యక్తి ఏడాది జైలు శిక్ష, రూ. 50వేల జరిమానా విధిస్తూ కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జీ కం మెజిస్ట్రేట్ గురువారం తీర్పు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ వివరాల ప్రకారం ఏప్రిల్ 2015లో అనుమతులు లేకుండా మందులు నిల్వచేసి అమ్ముతున్నారని సమాచారం మేరకు ఔషద నియంత్రణ అధికారులు పట్టణంలోని శ్రీరామక్లినిక్‌పై దాడి చేసి పలు రకాల మందులు స్వాధీనం చేసుకుని జప్తు చేసి కోర్టులో కంప్లైంట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున కె.మాధవి వాదనలు వినిపించగా, సాక్ష్యాదారాలను ప రిశీలించిన పిదప డ్రగ్స్ అండ్ కాస్మిటిక్ చట్ట నిబంధనలకు విరుద్ధంగా మందులు నిల్వచేసి అమ్మినట్లు రుజువుకావడంతో నిందితునికి ఏడాది జైలు శిక్ష, రూ. 50వేల జరిమానా విధిస్తూ జడ్జీ తీర్పు వెల్లడించినట్లు జిల్లా డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ వి.ఉపేందర్ తెలిపారు.

## గాయపడ్డ వారిని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ శంకులపల్లికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మోర రజిత రోడ్డు ప్రమా దంలో గాయపడి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,యూత్ నాయకులు ప్రభాత్‌సింగ్ ఠాకూర్, గిరి,రంగు మహేష్,రిజ్వాన్,ఎనుగుల రాజు,నక్క గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వంలో సాగు తాగునీటికి డోకా లేదు

**సమృద్ధిగా పంటలు దిగుబడి,రైతులకు ఇబ్బందులు లేకుండా గత టిఆర్ఎస్ పాలన**

**అనేక ఉచిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సాగు తాగునీటికి డోకా లేదని రైతులు పంటల అధిక దిగుబడితో సంతోషంగా ఉన్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణంలో ఆర్‌డివో కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా గురువారం రైతులు పక్షాన రైతు ధర్నా కార్యక్రమం చేపట్టి,ఆర్‌డివోకు వినతిపత్రం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్‌లు అందజేశారు.ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే కెసిఆర్ గొప్ప ఆలోచన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం,మిషన్ కాకతీయతో 24 గంటల కరెంటు,రైతుబంధు,సకాలంలో ఎరువులు పంపిణీ రైతన్నలకు చేయడం వల్ల 2022-23లో 1 కోటి 6 లక్షలు మెట్రిక్ టన్నుల వరిదాన్యం దిగుబడి వచ్చింది ప్రభుత్వం కొనుగోలు చేసిందని అన్నారు.నేడు పంజాబ్ తర్వాత తెలంగాణ వరిధాన్యం దిగుబడిలో రెండవ స్థానంలో ఉందని,బీడుగా ఉన్న తెలంంగాణను పచ్చగా మార్చిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు.కాకతీయుల చెరువులను తవ్వింది కెసిఆర్‌రే,26 లక్షల చెరువులను 5400 కోట్లతో బాగు చేసుకున్నామని,దాన్యం కొనుగోలులో అధికారులు,ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని,రైతులు ప్రైవేట్ వ్యక్తులకు,మిల్లర్‌లకు క్వింటాళ్లుకు 1800 చొప్పున విక్రయిస్తున్నారని అన్నారు.రైతుభీమాతో రైతులకు కుటుంబాలకు భరోసా ఇచ్చినామని,తెలంగాణ రైతాంగం కాంగ్రెస్‌పార్టీకి గుణపాఠం చెప్తారని,రైతుల పక్షాన ప్రశ్నిస్తాం అని,వారికి అండగా ఉంటాం అని ఎమ్మెల్యే అన్నారు.జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిచింది అబద్దాల హామీలతో,ఎంపి ఎన్నికలు అయిన వెంటనే డబ్బాలో ఓట్లుపడ్డ తర్వాత సన్న వడ్లకే 500 బోనస్ అనడంతో రైతులను మోసం చేశారని,రాహుల్‌గాంధీ,సిఎం రేవంత్‌రెడ్డి,జీవన్‌రెడ్డి ప్రతి పంటకు బోనస్ ఇస్తామని అన్నారని,బస్సుయాత్రతో ఎండిన పంట పొలాలు కెసిఆర్ పరిశీలిస్తూ రైతులకు అండగా ఉంటే రేవంత్‌రెడ్డి ఐపిఎల్ మ్యాచ్‌లు చూస్తూ ఎంజాయ్ చేయడం చాలా బాధకరమని అన్నారు.త్వరితగతిన దాన్యం తరలింపు చేసి ఖాతాల్లో నగదు జమ చేసిన ఘనత కెసిఆర్‌ది అని అన్నారు.గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పెట్టుబడి కోసం అప్పులు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో రైతు రాజుగా మారి ఇతరులకు అప్పు ఇచ్చే పరిస్థితి తీసుకువచ్చింది కెసిఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల,పట్టణ,పార్టీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు,ప్రజాప్రతినిధులు,రైతు నాయకులు,రైతులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో గురువారం ఉదయం పూట ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది.గ్రామానికి చెందిన జుంతుల గోపాల్‌రెడ్డి వాము కాలిపోయింది.స్థానికులు విషయం తెలుసుకున్న వెంటనే మంటలు ఆర్పే ప్రయత్న చేశారు.కానీ రెండు ట్రాక్టర్ల గడ్డి వాము పూర్తిగా దగ్ధం అయింది.ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా స్థానికులు మంటలను నియంత్రించారు.దీంతో భారీ ప్రమాదం తప్పిందని స్తానికులు తెలిపారు.



# కోరుట్ల వార్త

## శ్రీసాయిరామ ఆదాయం రూ. 5లక్షల 52వేలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసాయిరామ ఆలయ హుండీలను దేవాలయ మహా మండపంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీలను విప్పి లెక్కించారు. ఈ లెక్కింపులో ఆలయానికి రూ. 5లక్షల 52వేల 470 ఆదాయంగా సమకూరింది. కొంత మిశ్రమ వెండి, మిశ్రమ బంగారం రాగా కంసాలి లేనందున మళ్లీ హుండీలోనే వేసినట్లు ఆలయ ఈఓ కాంతారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు సత్యనారాయణ, సాయిబాబా సేవా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా జగిత్యాల బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించి ఆర్డీఓ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన ్నం అనీల్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ముగిసిన వెంటనే వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 5వందలు బోనస్ చెల్లిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఇప్పుడు సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించి మోసం చేశారన్నారు. రాష్ట్రంలో 90శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారని, ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వ ఇలా ఎలా ప్రకటిస్తారన్నారు. రైతుబంధు, రైతు భరోసా ఇవ్వకుండా రైతాంగాన్ని అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందన్నారు. రైతులు పండించిన అన్ని రకాల వడ్లకు రూ. 5వందలు బోనస్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోట నారాయణ, ఫహీం, చీటి వెంకట్రావ్, అంజయ్య, సుధవేని భూమయ్య, తుక్కారాం, సురేందర్, అన్వర్, వినోద్, కృష్ణ, సనావొద్దీన్‌లతో పాటూ ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన అబ్దుల్ హఫీజ్ గురువారం మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని కుమారులు ఇమ్రాన్, ఇర్ఫాన్‌లకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.



# అప్రమత్తతతోనే డెంగ్యూ నివారణ

గొల్లపల్లి,ప్రభాతవార్త :

అవగాహన అప్రమత్తతతోనే అంటూ వ్యాధులను దూరం చేసుకోవచ్చని మండల వైద్యాదికారి డాక్టర్ నరేష్ అన్నారు.సీజనల్ వ్యాధులలో అంటు వ్యాధులు అతి భయంకర మైనవని అందులో డెంగ్యూ జ్వరం రాకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రతి ఒక్కరు దోమల వ్యాప్తిని అరికట్టాలని పిలుపునిచ్చారు.జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం దోమ కుట్టడం వలన ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి



చెందుతుంది.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.మురికి నీటి గుంటల్లో కిరోసిన్ గాని వాడిన ఇంజన్ ఆయిల్‌ను వారానికి ఒకసారి వేసుకోవాలి.మరుగుదొడ్డి గాలి గొట్టాలను జాలీలు కట్టుకోవాలి.దోమ తెరలు వాడుకోవాలి.నీటి గుంతలు ఉండకుండా ఉండాలని,డ్రైడే ప్రతి శుక్రవారం పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో గట్టు శ్రీధర్,సూపర్వైజర్లు,రమేష్,నరేంధర్,శారద,ఎఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అంబారిపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలో జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఈ రోజు జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు.డెంగ్యూ ఎలా సోకుతుంది.దాని లక్షణాలు, చికిత్స,నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద అవగాహన కల్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.లవకుమార్, సూపర్వైజర్ రమణవల్లి,ఎంఎల్‌హెచ్‌పి గణేష్, రక్షిత, ఎఎన్ఎం లావణ్య, బుచ్చమ్మ, చంద్రకళ,విజయలక్ష్మి,సునీత,వినోద,హెల్త్ అసిస్టెంట్ శ్రీను,ఆశా కార్యకర్తలు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోళ్లు లేక బీటిలో పేరుకపోయిన ధాన్యం నిల్వలు

### ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామం మండలంలోని అతిపెద్ద గ్రామమైనప్పటికీ వడ్ల కొనుగోలులో మాత్రం మారుమూల పల్లెల కంటే వెనుకబడిపోయింది.చుట్టూ ఉన్న పల్లెల్లో ఎప్పటికప్పుడు వడ్ల తరలింపు జరుగుతున్నప్పటికీ తుంగూర్ వడ్ల బిటీలో ఎటు చూసినా అన్ని వైపులా పేరుకపోయిన వడ్ల కుప్పలు దర్శనం ఇస్తున్నాయి.ఒకొక్క రైతు నెల రోజుల నుండి వడ్లు బిటిలో పోసినప్పటికీ లారీలు రాక తూకం వేయడం లేదని పేర్కొన్నారు.బిటిలో వడ్ల కుప్పలకు సరైన రక్షణ లేక గతంలో దొంగతనాలు జరిగినట్లు పేర్కొన్నారు.అంతే కాకుండా నిల్వ ఉంచిన వడ్ల కుప్పలపై అడవి పందుల దాడులు చేసి చిందర వందర చేసినా దృశ్యాలు కనిపిస్తున్నాయి.ఇప్పటికైన అధికారులు మేల్కొని త్వరగా వడ్లను తరలించకపోతే రైతులు చాలా నష్టపోయే అవకాశం ఉంది.రాబోయే రోజులో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున,అదికారులు,త్వరగా స్పందించి వడ్లు తరలించాలని రైతులు వేడుకుంటున్నారు.

## వడదెబ్బతో హమాలీ మృతి

వెల్గటూర్,ప్రభాతవార్త :



వడదెబ్బతో హమాలీగా పనిచేస్తున్న మోకెనపల్లి రాజయ్య(50) మృతి చెందిన సంఘటన ముత్తునూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం వెల్గటూర్ మండలంలోని ముత్తునూర్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దినసరి కూలీ,హమాలీగా పనిచేస్తున్న మోకెనపల్లి రాజయ్య, ఎండ వేడికి తట్టుకోలేక వడదెబ్బతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికులు ధర్మారంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందాడని తెలిపారు.మృతుడికి ఇద్దరు అమ్మాయిలు,కుమారుడు ఉన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

ధర్మపురి,ప్రభాతవార్త :



వరి ధాన్యంపై మద్దతు ధర రూ.500 చెల్లిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇంత వరకు చెల్లించలేదని పేర్కొంటూ, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ వేసవి కాలంలో రైతులు పండించిన వరి ధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అయ్యోరి రాజేష్,మొగిలి శేఖర్, ఒడ్నాల మల్లేశం,మొగిలి శేఖర్, చెరుకు తిరుపతి,కడారి రాజేశ్,మైపాల్ రెడ్డి,అయ్యోరి వేణుగోపాల్,బండారి అశోక్, యూనిస్,సంగి శేఖర్,అనంతుల లక్ష్మణ్,ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్ల దోస్త్ సహాయక కేంద్రం ఏర్పాటు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ తత్సమాన పరీక్షలు పాసైన విద్యార్థిని,విద్యార్థులందరూ డిగ్రీలో ప్రవేశాల కొరకై దోస్త్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని,రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి అని స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి ప్రిన్సిపల్,జిల్లా దోస్త్ అడ్మిషన్లలో ఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్,ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలోని విద్యార్థులందరూ ఈ సహాయక కేంద్ర వసతిని వినియోగించుకొని ఎలాంటి సాంకేతిక సమస్యలు గాని,ఇతర సమస్యలు కానీ తలెత్తిన్నట్లయితే 9848415835, 9885588419, 9963287177లను సంప్రదించాలని పేర్కొన్నారు.మొదటి విడుత వెబ్ ఆప్షన్లు మే 20 నుండి ప్రారంభమవుతాయని,మొదటి విడత సీట్ల కేటాయింపు వివిధ కళాశాలలకు జూన్ 6న ఉంటుందని,తర్వాత రెండవ విడత సీట్ల కేటాయింపు జూన్ 6 నుండి,మూడవ విడత జూన్ 19 నుండి ఉంటాయని,జూలై 8వ తేది నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.కావున విద్యార్థులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## లక్ష్మి నృసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ధర్మపురి,ప్రభాతవార్త :



నృసింహ నవరాత్రోత్స వాల్లో భాగంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో గురువారం 4వ రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వేళలో షోడశోపచార పూజలు, సహస్రనామార్చన,పంచోపనిషత్ లతో అభిషేకం ,కలశస్థాపన, స్థాపిత దేవత పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు.

## నిజాంబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా

### కలిసిన టిపిసిసి గల్ఫ్ కన్వీనర్

భీమారం,ప్రభాతవార్త :

నిజాంబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి.జీవన్‌రెడ్డి గెలుపు కోసం గల్ఫ్ విభాగం ఏ విధంగా కష్టపడిందో వివరించారు.అలాగే నిజాంబాద్ పార్లమెంట్ పరిధిలో జరిగిన ఎన్నికల సరళిని జీవన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.వారి వెంట ఉమ్మడి మేడిపల్లి మండల సీనియర్ నాయకులు సిహెచ్ నర్సింగారావు,నర్సా రెడ్డి,నర్సయ్య,మేడిపల్లి మండల అధికార ప్రతినిది చెపూరి నాగరాజు,బీమారం మండల అధికార ప్రతినిది హరీష్,ఎనుగంటి ఉన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాల లేమీ..?

### మండే వేసవిలో తగినంత మంచి నీరు కరువు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో పలు గ్రామాల్లో ఉపాధి పనులు నడుస్తున్నాయి.కానీ వారికి సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అవుతున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే బీర్‌పూర్ మండలంలోని అతిపెద్ద గ్రామం తుంగూర్ గ్రామంలో మూడ వందల యాభై మందికి పైగా కూలీలు ఉపాది హామీ పనిచేస్తున్నారు.వారికి సరిపడా తాగేనీరు అందుబాటులో ఉండటం లేదని వేసవిలో అలసిపోయిన కూలీలు సేద తీరడానికి ఏర్పాటు చేసిన గుడారాలు బలంగా విచినా ఎదురు గాల్పులకు ఊడిపోయి పడి పోయాయి.వాటిని తిరిగి ఏర్పాటు చేయడం లేదని కూలీలు పేర్కొన్నారు.ఈ విషయం పైన గ్రామ సెక్రెటరీని సంప్రదించగా వారు సానుకూలంగా స్పందించారు.వారికి సరిపడా తాగునీరు,షాడో షెడ్డు ఏర్పాటు చేపిస్తామని తెలిపారు.ప్రస్తుత వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ఉపాధి పని చేస్తున్నా కూలీలకు అధికారులు స్పందించి అన్ని రకాల సౌకర్యాలు అందించాలని కోరుతున్నారు.

## వైస్ ఎంపిపికి పరామర్శ

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి వైస్ ఎంపిపి ఆవుల సత్యం అనారోగ్యంతో జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న గొల్లపల్లి ప్యాక్స్ డైరెక్టర్ కచ్చు కొమురయ్య,గంగాపూర్ మాజీ సర్పంచ్ దొరగండ్ల జగన్,బిఆర్ఎస్ నాయకులు తాండ్ర కిరణ్‌లు పరామర్శించారు.తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# విద్యుత్ షాక్ తో రెండు గౌడి దున్నపోతులు మృతి

భూపాలపల్లి రూరల్, మే 16, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలంలోని పంబాపూర్ గ్రామంలో విద్యుత్ షాక్ తో శాదం వెంకన్న, చింతకాయల కిరణ్ అనే ఇద్దరు రైతులకు చెందిన రెండు గౌడు దున్నపోతు (బర్రె)లు గురువారం మృతి చెందాయి. బాధితులు శాదం వెంకన్న, చింతకాయల కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం గౌడి దున్నపోతులను (గేదే) సీడ్ (విత్తనం) కొరకు పెంచుకుంటున్నామన్నారు. ఈ క్రమంలో రోజువారి లాగానే బుధవారం మేత మేయడానికి పశువుల మందలోకి తోలామని, ఉదయం పోయిన గౌడి దున్నపోతులు సాయంత్రం వరకు కూడా తమ ఇంటికి రాకపోవడంతో రాత్రంతా గౌడి దున్నపోతుల గురించి వెతికామని, అయినప్పటికి ఫలితం లేకుండా పోయిందన్నారు. గురువారం ఉదయం తమ గ్రామానికి చెందిన రైతు ఎల్లముల ఐలుమల్లు పొలం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తీగలు తగిలి మృతి చెంది ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పశువుల వైద్యాధికారికి సమాచారం ఇవ్వగా గ్రామ పెద్దల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి, విద్యుత్ షాక్ తో గౌడి దున్నపోతులు మృతి చెందాయని నిర్ధారించి విద్యుత్ అధికారులకు నివేదిక పంపారన్నారు. శాదం వెంకన్నకు చెందిన గౌడి దున్నపోతు విలువ రూ 1,15,000, చింతకాయల కిరణ్ కు చెందిన గౌడి



దున్నపోతు విలువ రూ. 95,000 ఉంటుందన్నారు. తమ గ్రామంలో గేదేల విత్తనం కొరకు పెంచుకుంటున్న రెండు గౌడి దున్నపోతులు మృతి చెందాయని, తద్వారా తమకు రూ. 2,10,000 ఆర్థిక నష్టం జరిగిందని, తమ బాధలు ప్రభుత్వం గుర్తించి, నష్టపరిహారం అందించి, తమను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**బైకు పై వెళ్తున్న ఇద్దరు వృద్ధ దంపతులను ఢీకొన్న టిప్పర్ లారీ...!**

**-పోలీస్ వాహనంలో వృద్ధ దంపతులను హాస్పిటల్‌కు తరలింపు**

భూపాలపల్లి రూరల్, మే 16, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనగా ఇద్దరు దంపతులకు పెను ప్రమాదం తప్పింది జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఈ ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. కారల్ మార్క్స్ కాలనీకి చెందిన శిరుప సమ్మయ్య విజయలక్ష్మి దంపతులు సుభాష్ కాలనీ వైపు వెళ్తుండగా రోడ్డు క్రాస్ చేస్తున్న క్రమంలో కాటారం వైపు నుంచి వచ్చిన లారీ వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ఘటనలో ఇరువురు కింద పడిపోగా విజయలక్ష్మికి తీవ్ర గాయం గాక ఆమే భర్తకు స్వల్పంగా గాయమైంది. ఆ వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని పోలీస్ కానిస్టేబుల్ తాబ్బు



గాయపడ్డ ఇరువురిని వంద పడకల ఆసుపత్రికి స్వయంగా తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి పోలీసులు వెల్లడించారు.

# మహా త్రిపుర సుందరిగా భద్రకాళి అమ్మవారు

**ఉభయ దాతలుగా వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం**

**మాజీ మేయర్ గుండ ప్రకాష్ అమ్మవారికి**

**పట్టువస్త్రాలు, ప్రత్యేక పూజలు**



వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. గురువారం ఉదయం 4గంటలకు అమ్మవారికి నిత్యహనికం నిర్వహించి వతుస్థానార్చన తర్వాత అమ్మవారికి బలి ఉత్సవం నిర్వహించారు. సాయంకాలం అమ్మవారికి అర్చనాదులు,సాయం ఔపసన, దీక్ష, హోమం, బలిహరణ జరుపబడిన అనంతరం అమ్మవారిని భద్రకాళి మహా త్రిపుర సుందరిగా అలంకరించి రథసేవ నిర్వహించారు. ఈ రథ సేవలో వందలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారి రథం లాగుతూ భక్తి పారవశ్యంతో పులకించిపో యారు. ఆహ్లాదకరమైన ప్రకృతి సిద్ధమైన వాతావరణంలో అమ్మవారిగుడిలో రథసేవ జరుగుతున్నంతసేపు భద్రకాళి శరణం నామ స్మరణతో దేవాలయ ప్రాంగణమంతా మారు మోగింది. ఈ బ్రహ్మోత్సవాల్లో ఉభయదాతలుగా వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆహ్వానం మేరకు అనేక మంది ఆర్యవైశ్యులు ఆలయానికి విచ్చేసి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవాలు ఆర్యవైశ్య ముఖ్య అతిథిగా వరంగల్ పట్టణ అధ్యక్షులు





మాజీ మేయర్ గుండా ప్రకాశరావు హాజరై అమ్మవారిక పట్టువస్త్రాలతో వేదమంత్రాలతో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి అభిషేకం నిర్వహించి 1000 మంది నారిమణులతో అమ్మవారికి కుంకుమార్చన , దుర్గాహోమం, లక్ష్మి హోమాదుల గ్రహమకం జరపబడ్డాయి. దేవాలయంకు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ ఏర్పాట్లులో ఆలయ కార్యనిర్వహణాధికారి శేష భారతి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొనపునూరి వీరన్న, మల్యాల వీరమల్లయ్య, ప్రోగ్రాం కన్వీనర్లు అయిత గోపినాథ్, నాగేశ్వరరావు, కల్పనాగరాజు, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యాలయంలో ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం

**- డెంగ్యూవ్యాధిని నిర్మూలించేందుకు సమన్వయంతో కృషి చేయాలి**

**- వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ**

వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

డెంగ్యూ వ్యాధిని నిర్మూలించేందుకు అన్నిశాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకట రమణ అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ డెంగ్యూ దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ పాల్గొని మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా ఈ సంవత్సరం సమాజంతో భాగస్వామ్యమై డెంగ్యూ వ్యాధిని నివారించుదాం అనే నినాదంతో అన్ని శాఖల సమన్వయంతో డెంగ్యూ వ్యాధిని నిర్మూలించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుదార్‌సింగ్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధికి పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు సంబంధం లేకుండా వ్యాధి వ్యాప్తి చెందుతుందని ప్రతి శుక్రవారం డ్రైడే - ఫ్రైడే పాటిస్తూ దోమ లార్వా ఉండే నీటి విలువ స్థావరాలను గుర్తించి నిర్మూలించడం ద్వారా వ్యాధులు ప్రబలకుండా నిర్మూలించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎన్విడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సత్యేంద్రనాథ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గోపాల్‌రావు, డిప్యూటి డెమో అనిల్‌కుమార్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న బ్యాగు అందజేత మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్

వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న బ్యాగును మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్ మహిళకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోవర్ధన్ మాట్లాడుతూ బెల్లంపల్లి నుండి ఖిల్లా వరంగల్ కోటను పర్యటనకు వచ్చిన దుర్గం రాధ తన కుటుంబం 20మంది సభ్యులు ఖిల్లా కోట, ఏక శిలాపార్క్, కుష్‌మహల్ ప్రాంతాలను సందర్శించి ఇంటికి వెళ్తున్న సమయంలో దుర్గం రాధ తన హ్యాండ్ బ్యాగ్ దానిలో 6వేల రూపాయలు, బయోమెట్రిక్ మిషన్, విలువైన పత్రాలు బ్యాగ్‌లో పెట్టి ఏకశిలా పార్కులో మర్చిపోగా వెంటనే మిల్స్ కాలనీ పోలీస్ వారిని సంప్రదించగా వెంటనే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆదేశాల ప్రకారం ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్, హోంగార్డు సాంబయ్యలు ఏకశిలా పార్క్‌లో వెతకగా పార్క్‌లో బ్యాగ్‌తో పాటు అన్ని దొరకడం జరిగింది. అట్టి బ్యాగ్‌ను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సమక్షంలో దుర్గం రాద తన బ్యాగును అప్పజెప్పినందుకు పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

రాజన్న సిరిసిల్ల వార్త
సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

# ధాన్యం బస్తాలతో రైతులు రోడ్డు బైఠాయింపు

## -గంటల తరబడి ఆందోళన

## -అధికారులు తీరుపై ఆగ్రహం



**కోనరావుపేట,(ప్రభాతవార్త):**
నెలల తరబడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు పడుతున్న తెచ్చిన ధాన్యంను తూకం వేయడం లేదని రైతులు ధాన్యం బస్తాలతో రోడ్డుడ పై బైఠాయించారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో రైతులు రైతులు రోడ్డు పై బైఠాయించి, ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ పండించిన పంటను అమ్ముకునేందుకు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందనీ, పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. లారీల కొరత పేరుతో తూకం వేయకపోవడం, ఎండ తీవ్రతకు వడ్లు ఎండిపోయి, బుర్రలుగా మారి, తాము నష్టపోతున్నామన్నారు.కేంద్రం ప్రారంభం నుంచి అధికారులు ఇటు వైపు వచ్చిన దాఖాలు లేవన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. గంటల తరబడి రోడ్డు పై బైఠాయించడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికి ఫలితం లేకుండాపోయింది. ధాన్యం తూకం వేసే వరకు దీక్షకు దిగుతామన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ధాన్యం తూకం వేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# 10శాతం యారన్ సబ్సిడీ తగ్గింపు విధానాన్ని మానుకోవాలి

## - గతంలో మాదిరిగా యథావిధిగా యారన్ సబ్సిడీ డబ్బులు కార్మికులకు అందించాలి

## - సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ డిమాండ్



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**
ప్రభుత్వం, అధికారులు 10శాతం యారన్ సబ్సిడీ తగ్గింపు విధానాన్ని మానుకోవాలని సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ డిమాండ్ చేశారు. టెక్స్‌టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ అధ్యక్షతన టెక్స్‌టైల్ పార్క్‌లోని క్యాంటీన్ వద్ద గురువారం జరిగింది. ఈ సమావేశంలో టెక్స్‌టైల్ పార్క్‌లో 2022-23 సంవత్సరాలలో ఉత్పత్తి చేసిన బతుకమ్మ చీరల బ్లౌజ్ పీస్ వస్త్రానికి సంబంధించి కార్మికులకు రావాల్సిన 10శాతం యారన్ సబ్సిడీ తగ్గింపు చేసిన విషయంపై చర్చించి యారన్ సబ్సిడీ డబ్బులు తగ్గించకుండా గతంలో ఇచ్చిన బాధ్యత గానీ యథావిధిగా ప్రభుత్వం అందించే విధంగా రెండు, మూడు రోజుల్లో చర్యలు తీసుకోవాలని, లేకుంటే కార్మికులందరితో హైదరాబాద్‌లోని చేనేత జౌళి శాఖ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ బతుకమ్మ చీరల 10శాతం యారన్ సబ్సిడీ అందించే విషయంలో ప్రస్తుత ప్రభుత్వం, చేనేత జౌళి శాఖ డైరెక్టర్ గతంలో ఇచ్చిన మాదిరిగా మీటర్‌కు 1.42 పైసలు కాకుండా చెల్లించిన కూలి, పొందిన వేతనం మీద 20శాతం సబ్సిడీ డబ్బులు అందించడం జరుగుతుందని, దీని వల్ల టెక్స్‌టైల్ పార్క్‌లో గతంలో వచ్చిన దానికంటే నాలుగు వంతులు తక్కువ డబ్బులు కార్మికులకు వచ్చే అవకాశం ఉందని, దీని వల్ల ఒక్కో కార్మికుడు వేలాది రూపాయలను నష్టపోవడం జరుగుతుందని. కార్మికులకు నష్టం జరిగే విధంగా తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం, అధికారులు వెంటనే వెనక్కి తీసుకొని, గతంలో మాదిరిగా యథావిధిగా రెండు, మూడు రోజుల వరకు కార్మికులకు సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు అన్నల్దాస్ గణేష్, టెక్స్‌టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అక్కల శ్రీనివాస్, జెల్ల సదానందం, ఆడెపు శుభ శేఖర్, రాజమల్లు, శ్రీనివాస్, రవి, నరేష్, శ్రీకాంత్, వెంకటేష్, సంపత్, ఆంజనేయులు, రాజశేఖర్, రమేష్, రాజు, శంకర్, అంబదాస్, టెక్స్‌టైల్ పార్క్ కార్మికులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులు సూరవ్వ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**
గ్రామ పంచాయతీ కార్మికులు లింగం సూరవ్వ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ కోరారు. సిఐటియు అనుబంధ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తంగళ్ళపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో లింగం సూరవ్వ భౌతిక దేహంపై గురువారం పూలదండ, ఎర్ర జెండా వేసి నివాళి అర్పించారు. జిల్లాలో పంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు రాక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెండింగ్ జీతాలు చెల్లించాలని మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులకు అనేక సార్లు తెలియజేసిన కూడా పెండింగ్ జీతాలను చెల్లించడం లేదని, తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ కార్మికురాలిగా పని చేస్తున్న లింగం సూరవ్వ బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించడం జరిగిందని తెలిపారు. మృతురాలు లింగం సూరవ్వ కూడా మూడు నెలల నుంచి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఇప్పటికే అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న గ్రామ పంచాయతీకార్మికులకు జిల్లా వ్యాప్తంగా నెలల తరబడి వేతనాలు అందక కార్మికులు వారి కుటుంబాలను పోషించుకోలేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పులు కూడా దొరకని పరిస్థితుల్లో పస్తులుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకొని కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలు అందించాలని, ప్రతి నెల 5వ తేదీ వరకే వేతనాలను ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, లేకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని అన్నారు. అదేవిధంగా మృతి చెందిన సూరవ్వ కుటుంబానికి ప్రభుత్వం 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, కార్యదర్శి లింగంపల్లి కృష్ణవేణి, ఉపాధ్యక్షులు రవీందర్, గ్రామ పంచాయతీ కార్మికులున్నారు.

# చిన్నారులపై కుక్కల దాడి...

## - ఇద్దరికి తీవ్ర గాయాలు



**సిరిసిల్ల టౌన్, మే 16, (ప్రభాతవార్త) :**
ఇద్దరు చిన్నారులపై వీధి కుక్కలు దాడి దాడి చేశాయి. సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డు పరిధి సుందరయ్య నగర్‌లో గురువారం కుక్కలు ఇద్దరు చిన్నారులపై దాడి చేసి కరువడంతో ఆందోళన చెందుతున్నారు. గతంలో కూడ కుక్కలు దాడి చేసి గాయపర్చిన సంఘటనలు ఉన్నాయని ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. నర్సింగోజ్ లిమ్స్, ఆద్య అనే చిన్నారులపై దాడి చేసి గాయపర్చాయి. గాయపడిన చిన్నారులను స్థానిక జిల్లా కేంద్ర ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్ళారు. ఇప్పటి వరకు సుమారు ఎనిమిద మందిపై వీధి కుక్కలు దాడి చేసి గాయపర్చాయని స్థానికులు తెలిపారు. వెంటనే తమను కుక్కల బారి నుంచి కాపాడాలని మున్సిపల్ అధికారులను స్థానికులు కోరారు.

# వైద్యానికి చేయుత అందజేసిన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు



**సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త) :**
సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ గ్రామానికి చెందిన సోమారపు గంగయ్య చిన్న కూతురికి గుండె వ్యాధితో బాధపడుతున్న కుటుంబానికి పీజి ప్రైవేట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో అధ్యక్షుడు అల్లాడి చంద్ర శేఖర్ గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వైద్యం కోసం ఆర్థికంగా తల్లడిల్లుతున్న కుటుంబానికి దాతలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. సహచర ఉద్యోగులుతో 35000 ఆర్థిక సహాయం అందించారు. వాట్స్ మేసేజ్ ద్వారా స్పందించి సహాయం అందించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుతో రైతు మృతి చెందడం బాధాకరం

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**
పిడుగుపాటుతో రైతు మృతి చెందడం బాధాకరమని, నిరుపేద రైతు కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయంగా ఐదు లక్షల రూపాయలు అందజేసి ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు పేర్కొన్నారు. భరత్ నగర్ గ్రామానికి చెందిన రుద్రారపు చంద్రయ్య గురువారం మధ్యాహ్నం పొలం పనులు చేస్తుండగా, అకాల వర్షానికి పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. పిడుగుపాటుకు గురై చంద్రయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మండల బిజెపి నాయకులు చంద్రయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఇందులో బిజెపి మండల నాయకులు రాజు, మహేందర్, కాలి చరణ్ తదితరులున్నారు.

# డెంగ్యూపై అవగాహన ర్యాలీ



**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ అవగాహణ సమావేశం ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ డాక్టర్ మీర్జా విలాయత్ బేగ్ మాట్లాడుతూ సమాజంలో భాగస్వామ్యమై డెంగ్యూను నివారించాలన్నారు. దోమలను నిర్మూలించండి దోమ కాటు నుండి రక్షించుకోండి అని పిలుపునిచ్చారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడేగా పాటించి నిల్వ ఉన్న నీటిని తొలగించి ఆరబెట్టి తిరిగి నీటిని నింపుకోవాలని తెలిపారు. ఇళ్లలలోని కుండీలలో నిల్వ ఉన్న నీళ్ళను, టైర్లలో నిలువ ఉన్న నీటిని, కూలర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలన్నారు. ఇంటి ప్రక్కన నీరు నిలవకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు వాణి, అంజిత్‌రెడ్డి, ఇంఛార్జ్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్, విజయ్, జగన్నాథం, అచ్యుత్ రావు, ఏఎన్ఎం, ఆశా వర్కర్‌లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

**మల్యాల, ప్రభాత వార్త:** దోమల వలన వ్యాధులు సంక్రమించకుండా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని మల్యాల ప్రాథమక ఆరోగ్య కేంద్రం వైధ్యాధికారి మౌనిక అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద డెంగ్యూ నివారణకై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ కుట్టడం వలన డెంగ్యూ వ్యాధీ వచ్చే అవకాశాలు ఉన్నాయని, దీనికి నివారణ ఒక్కటే మార్గమని దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధీలోని వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కింది

- రైతులకు వెంటనే వడ్లకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇవ్వాలి
- మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**మానకొండూర్, ప్రభాత వార్త:** అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలువు మేరకు వడ్లకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల తహశీల్దార్ కార్యాలయంలో నయాబ్ తహశీల్దార్ సమ్మయ్యకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని అన్నారని, ఇప్పటి వరకు ఎన్నికల సందర్భంగా రుణమాఫీ చేస్తామని అబద్ధవు హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. వెంటనే రైతులకు 500 రూపాయలు బోనస్ ప్రకటించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మానకొండూర్ సొసైటి అధ్యక్షులు నల్ల గోవింద రెడ్డి, మాజీ సర్పంచులు ఎలగందుల సుదర్శన్, మర్రి కొండయ్య యాదవ్, మండల నాయకులు పిట్టల మధు, శాతరాజు యాదగిరి, గుర్రం కిరణ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, రామంచ గోపాల్ రెడ్డి, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# హరితహారం చెట్లు హరి

- నేలమట్టవుతున్న పచ్చని చెట్లు - తీరు మార్చుకొని ట్రాన్స్‌కో అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు - ముత్తారంలో విద్యుత్ అధికారుల నిర్వాకం





**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలో హరితహారం చెట్లను విద్యుత్ శాఖ అధికారుల కరెంట్ తీగల మరమ్మత్తుల పేరుతో హరించి వేస్తున్నారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు చెట్లుగా ఎదిగి విద్యుత్ అధికారుల నిర్వాకం వల్ల నేలమట్టమవుతున్నాయి. గత ప్రభుత్వ హాయాంలో హరితహారంలో భాగంగా ముత్తారం మండలంలో వేలాది మొక్కలను రోడ్లకు ఇరువైపులా నాటించారు. ప్రస్తుతం అవి చెట్లుగా ఎదిగి వాహనదారులకు, ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. అయితే కరెంట్ మరమ్మత్తుల పేరిట విద్యార్థులు అధికారులు గత నెల రోజుల క్రితం ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న సుమారు 30 చెట్లను నరికివేయించారు. అంతేకాకుండా రెండు రోజుల క్రితం సుమారు 40 చెట్లను మండల కేంద్రంలో నరికివేయించారు. అంతటితో ఆగకుండా గురువారం ముత్తారం-పారుపల్లి ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లను మండల విద్యుత్ అధికారులు కట్టర్ మిషన్ సహాయంతో నరికివేయించారు. విద్యుత్ లైన్ల కింద పెరిగిన చెట్ల కొమ్మలను అధికారులు తొలగించాల్సి ఉండగా, ఏకంగా పెద్ద పెద్ద వృక్షాలను మిషన్ల సహాయంతో నరికివేయించడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెట్ల నరికవేతపై ఎంపిడిఓ లలిత ప్రభాతవార్త వివరణ కోరగా, విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను మాత్రమే తొలగించాలని తెలిపారు. ఏకంగా చెట్లను మిషన్ల సహాయంతో తొలగించిన అధికారులకు నోటీసులు జారీ చేశామని, విద్యుత్ అధికారుల నిర్వాకంపై త్వరలోనే చర్యలు ఉంటాయని తెలిపారు. విద్యుత్ అధికారులు ఇష్టానుసారంగా చెట్లను నరికివేయడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# లంచ్ విత్ సిఎంలో పాల్గొన్న సోషల్ మీడియా వారియర్స్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హైదరాబాద్‌లోని హోటల దస్పాల్లాలో గురువారం జరిగిన లంచ్ విత్ సిఎం కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దూళికట్ట సతీష్, రామగుండం నియోజక వర్గ సోషల్ మీడియా టీమ్ సభ్యులు సామల శ్రీనివాస్ నేత, పీక అరుణ్ కుమార్, మాదరవేని కిరణ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## యునెస్కో సమావేశానికి ఎన్నికైన

# ప్రొఫెసర్ డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి



**ఓదెల, ప్రభాత వార్త:** యునెస్కో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ (ఇఇ - నెట్) లో సహకారాన్ని పెంపొందించడం ద్వారా యువత కోసం సమర్ధవంతమైన వ్యవస్థాపకత విద్యా వ్యూహాల రూపకల్పన గురించి ఉజ్బేకిస్తాన్ లోని తాష్కెంట్ లో 10-11 అక్టోబర్ 2024 న విద్యా సంవత్సరం జరగనుంది. ఈ సమావేశానికి ఎంపిక చేస్తూ తనకు యునెస్కో ఆహ్వానం పంపినట్లు ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల అసోసియేషన్ ప్రొఫెసర్, ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవస్థాపకత విద్యా 21 వ శతాబ్ధపు అనిశ్చిత్తులను నావిగేట్ నుండి తిరిగి పుంజుకోవడానికి అవసరమైన వినూత్న ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ (ఇఇ - నెట్) ప్రోగ్రాంలను ప్రదర్శించడంతో పాటు అనుకూలత, స్థితిస్థాపకతలు, భవిష్యత్తు కార్యకలాపాల గురించి చర్చించనున్నట్లు పేర్కొన్నారు. యునెస్కో ఆసియా పసిఫిక్ ప్రోగ్రాం ఆఫ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ ఫర్ డెవలప్ మెంట్ (ఏపిఇఐడి) పేరుతో జరిగే ఈ సమావేశంలో వ్యవస్థాపక కార్యకలాపాలతో సాంకేతికత ఆవిష్కరణలను పెంపొందించడం, యువత ఆధారిత ప్రభుత్వ కార్యక్రమాలతో సహా యువత వ్యవస్థాపకత కోసం సహాయక, పర్యావరణ వ్యవస్థల నిర్మాణ మార్గదర్శకాలు చర్చించి కార్యాచరణ రూపొందించనున్నారు. వేగంగా మార్పు చెందుతున్న సామాజిక అవసరాలు, సమస్యల పరిష్కరణకు విద్యార్థుల్లో క్రిటికల్ థింకింగ్, ఇన్నోవేషన్ ద్వారా నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించి యువత వ్యవస్థాపకతకు అవసరమైన నైపుణ్యాలు, అవకాశాలు అందించే విధంగా వారు రూపొందించే నూతన స్టార్టప్స్ ద్వారా ఉద్యోగాలు కల్పించడం, యువకుల్లో మానసిక స్థైర్యం పెంపొందించడం, సామాజిక, పర్యావరణ సమస్యల పరిష్కరణకు నూతన మార్గాలు అన్వేషిస్తూ సుస్థిర అభివృద్ధికి కృషి చేయడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం యునెస్కో సమావేశానికి డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి ఎంపిక కావడం పట్ల కళాశాల మల్లారెడ్డి ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా. కల్వకుంట్ల రామకృష్ణ, తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కె. సురేందర్ రెడ్డి, స్టాఫ్ సెక్రటరి డా.ఎ. శ్రీనివాస్, జిల్లా బాధ్యులు డా.జి. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ డా. ప్రమోద్ కుమార్. టి. రాజయ్య, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## సింగరేణి ఛైర్మన్‌ను

# కలిసిన అధికారుల సంఘం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ ఐఆర్ఎస్‌ను గురువారం అధికారుల సంఘం ఆధ్వర్యంలోకలిశారు. అన్ని ఏరియాల నుంచి అధ్యక్షులు,కార్యదర్శి కలిసి అధికారుల పదోన్నతులు, వివిధ సమస్యలపై ఈ సందర్భంగా చర్చించారు. త్వరలో స్ట్రక్చర్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి స్పందించిన సిఅండ్ఎండి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో సింగరేణి బ్రాంచి ప్రెసిడెంట్ టి.లక్ష్మీవతి గౌడ్, పి.నర్సింహులు, జనరల్ సెక్రటరీ పోనుగోటి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్‌లు రాజీవ్, రాజగోపాల్, జాయింట్ సెక్రటరీ నరేష్ తదితరులున్నారు.





# రైతు పండించిన ప్రతి గింజకు 500 బోనస్ ప్రకటించాలి

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తుంది
- తప్పుడు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్
- కరీంనగర్ రైతు ధర్నాలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని.. తప్పుడు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.. గురువారం కరీంనగర్‌లోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించారు.. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుతో పాటు భారీ ఎత్తున రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు మాట ఇచ్చిన ప్రకారం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి, అన్ని రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు... తప్పుడు హామీలిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని... అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.. రుణమాఫీ, రైతుభరోసా, మద్ధతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామన్నారు. హామీలేవీ నిలబెట్టుకోకపోవడం వల్లే మేము రైతుల పక్షాన ధర్నా చేస్తున్నాం అన్నారు. మద్ధతు ధరతో పాటు ప్రతి రైతు అకౌంట్‌లో ఎలాంటి నిబంధనలు లేకుండా క్వింటాలుకు రూ.500 బోనస్ వేయాలని డిమాండ్ చేశారు.. ఓట్లు డబ్బులో పడగానే సీఎం రేవంత్ మాట మార్చాడని, కేవలం సన్నరకానికే రూ.500 బోనస్ ఇస్తాననడం మోస పూరిత చర్య అన్నారు.. కొనుగోలు కేంద్రాల్లో సన్నవడ్లను గుర్తించే విధానం లేదని.. ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు వచ్చినా ఇప్పటి వరకు 33 లక్షల టన్నులే కొన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతలేవని... తాము ఉన్నప్పుడు 95 లక్షల మెట్రిక్ టన్నులు కొన్నాం అని గుర్తు చేశారు.. తెలంగాణలో పంట దిగుబడి తగ్గిందా? లేదంటే రైతులు ప్రైవేటుకు అమ్ముకున్నారా? వెల్లడించాలని అన్నారు... అకాల వర్షాలతో అన్నదాతలు అల్లాడిపోతున్నారని, తడిచిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.. లేదంటే రైతు ఆగ్రహం చవి చూడక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, కొత్తపల్లి వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, కరీంనగర్ పాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సర్వర్, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, పొన్నం అనిల్, బుర్ర తిరుపతి గౌడ్, మంద రాజమల్లు, గంగాధర చందు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ వీర అభిమాని సైకిల్ యాత్ర

- వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో పిడిశెట్టి రాజు
- అసలైన ఉద్యమకారులకు గుర్తించకపోవడం చాలా బాధాకరం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బాగుండాలని, రాష్ట్ర ప్రజలు బాగుండాలని కోరుతూ గత పదేళ్ళలో హుస్నాబాద్ నుండి వేములవాడ, కొండగట్టు, యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధికి, కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దేవాలయం వరకు కేసీఆర్ వీర అభిమాని పిడిశెట్టి రాజు పాదయాత్ర చేసినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గత యేడాది కోనాయిపల్లి నుండి తిరుమల తిరుపతి దేవస్థానము వరకు సైకిల్ యాత్ర చేశానన్నారు.. భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి పోటీ చెయ్యడానికి అవకాశం ఇవ్వకపోవడంతో తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తూ కోహెడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, కేసీఆర్ వీర అభిమాని పిడిశెట్టి రాజు వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం చేసిన వీరోచిత పోరాటం నా జీవితంలో మరచిపోలేనిదన్నారు. అందుకే కేసీఆర్ అంటే చాలా భక్తి అని, వచ్చే ఫిబ్రవరిలో 71వ పుట్టినరోజు పురస్కరించుకొని మళ్లీ తిరుపతి దేవస్థానం వరకు సైకిల్ యాత్ర చెయ్యడానికి సిద్ధమేనని రాజు అన్నారు. కానీ కొంత మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు వల్ల కేసీఆర్‌కి తీవ్ర నష్టం జరిగిందని(మూడవ సారి సీఎం కాలేకపోవడం) ఆవేదన వ్యక్తం చేశారు.



ఇప్పటికైనా నా లాంటి ఉద్యమకారులకు ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎమ్మెల్యే వంటి వాటికి పోటీచేసే అవకాశం ఇవ్వాలని ప్రత్యేకంగా కేసీఆర్ అని రాజు విజ్ఞప్తి చేశారు. సైకిల్ పైనే ప్రచారం, కేసీఆర్ నినాదంతో ముందుకు సాగుతామని, పట్టభద్రులను ఓట్లు అభ్యర్థిస్తానని రాజు తెలిపారు.

## జపాన్ పర్యటనకు బయలుదేరుతున్న పూజశ్రీకి అభినందనల వెల్లువ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందినటువంటి ఎం.పూజశ్రీ జపాన్‌లోని సకుర పర్యటన అవకాశం పొందడం పట్ల గురువారం కీరంనగర్ జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లా సుల్తానబాద్‌లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్స్ విద్యార్థిని ఎం.పూజశ్రీ జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్‌లో తను ప్రదర్శించిన వీల్ ఆక్సిల్ కెమెరా ఆకట్టుకున్నదని, సృజనాత్మకంగా తయారు చేయబడినదని న్యాయనిర్ణేతలు తెలిపారని చెప్పారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనకు గాను జపాన్‌లోని సకురలో పాల్గొనడానికి ఆవకాశం కైవసం చేసుకున్నదని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని రూపొందించిన నమూనా గౌరవ రాష్ట్రపతి ద్రౌపది మూర్మ్మ కూడా పరిశీలించడం జరిగిందని, విద్యార్థిని అభినందించడం జరిగిందని చెప్పారు. భారతదేశం తరపున మే 19 నుండి 25 సకురలో పలువురు ఖ్యాతిగాంచిన శాస్త్రవేత్తల ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రదర్శన ఇవ్వబోతున్నదని, ఇంతటి ప్రతిష్టాత్మక అవకాశాన్ని పొందిన తెలంగాణలో నుండి రెండో విద్యార్థిని అని చెప్పారు. నిర్వహింపబడే ప్రదర్శనలో అద్భుతంగా రాణించాలని, ప్రపంచ దృష్టిని సైతం



ఆకర్షించుకోవాలని చెప్పారు. విద్యార్థిని ఎంపిక పట్ల పెద్దపల్లి డీఈఓ మాధవి, డిఎస్ఓ రవీనందన్‌రావు, పలువురు సైన్స్ ఉపాధ్యాయులు అభినందించారు. పర్యాటనకు బయలుదేరే విద్యార్థినికి పుష్పగుచ్ఛన్ని అందజేసి విదేశాలలో సైతం గణవిజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## శిశు గృహ నుండి చిన్నారి దత్తత

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న ఏడాదిన్నర పాపను హైదరాబాద్‌కు చెందిన పిల్లలు లేని దంపతులకు అధికారులు గురువారం దత్తతకు ఇచ్చారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఈ దత్తత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ శాంత, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేశ్ పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## వెలిచాలను అభినందించిన ఎనుముల



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో గురువారం కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పోలింగ్ జరిగిన తీరు పోలింగ్ సరళి గురించి చర్చించారు. కరీంనగర్ పార్లమెంట్ ఏడు నియోజకవర్గల ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలు, స్థానిక నాయకులకు కలుపుకొని సమన్వయంతో గట్టిగా పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి వెలిచాలను అభినందించారు.

## సోషల్ మీడియా కన్వీనర్లతో సిఎం సమావేశం



**వేములవాడ, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న సోషల్ మీడియా కన్వీనర్లతో గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా కన్వీనర్లు ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సోషల్ మీడియాను ప్రజల్లోకి తీసుకెళ్లారని వారిని అభినందించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కడూఅ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు సోషల్ మీడియా వేదికగా సిద్ధంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులకు సోషల్ మీడియా ద్వారా వారికి ధీటైన సమాధానం చెప్పాలని ఆయన సూచించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియయా కో కన్వీనర్ కనికరపు రాకేష్ తెలిపారు.

## విద్యుత్ లైన్ల కింద చెత్తను కాల్చకండి

**కరీంనగర్,ప్రభాతవార్త:** పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలోని 400 కేవీ విద్యుత్ లైన్ల కింద పంట మిగులును తగులబెట్టవద్దని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ చీఫ్ మేనేజర్ పవన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. విద్యుత్ లైన్ల కింద పంటలు పండించే రైతులు చేనులో మిగిలిన చెత్తను కాల్చివేసే క్రమంలో మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. మానకొండూర్ మండలంలోని అన్నారం, చెంగర్ల, దేవంపల్లి, రంగపేట, పోచంపల్లి, లలితాపూర్, ముంజంపల్లి, పచ్చునూరు, వేగురుపల్లి, వెల్ది గ్రామాలు, చిగురుమామిడి మండలంలోని చిగురుమామిడి, ఇందుర్తి, ముడిమాణిక్యం, ముల్కనూర్, నవాబుపేట, పీచుపల్లి, సుందరగిరి గ్రామాలు, తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్, మన్నెంపల్లి, పార్లపల్లి, పొలంపల్లి, పోరండ్ల గ్రామాల పరిధిలో విద్యుత్ లైన్ల కింద పంట సాగు చేసే రైతులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. విద్యుత్ లైన్ల కింద మంటలు పెడితే కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.. సమీపంలోని జంతువులు, మానవులకు హాని జరిగే ప్రమాదం ఉందంటున్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ లైన్ల కింద మంటలు పెట్టవద్దని ఆ ప్రకటనలో కోరారు.

# అక్రమంగా తరలిస్తున్న 27 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం పట్టివేత

## సిఐ బొల్లం రమేష్

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త*

సిఐ హుజురాబాద్ గారి ఆదేశాల మేరకు ఎస్సై సాంబయ్య గౌడ్ సిబ్బందితో కలిసి టీఎస్ 03 యూడీ 0406 నెంబర్ గల అశోక్ లేలాండ్ మినీ గూడ్స్ వెహికల్ నందు అక్రమంగా తరలిస్తున్న 27 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్‌ను పట్టుకోవడం జరిగింది. ఇట్టి పిడిఎస్ రైస్‌ను కందుగుల గ్రామస్తులైన బత్తుల ఆకయ్య, గంటా అనిల్, నర్రావుల అనిల్ అను వ్యక్తులు గ్రామాలలో పిడిఎస్ రైస్‌ను ప్రజల వద్ద నుండి తక్కువ రేటుకు కొని వాటిని అనంతసాగర్‌లోని కోళ్ళ ఫారాలకు అధిక ధరలకు తరలిస్తున్నారని ప్రాథమిక సమాచారం తెలిసిందన్నారు. పట్టుబడిన వాహనంతో బాటు అందులోని పిడిఎస్ రైస్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి



సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బొల్లం రమేష్ తెలిపారు.

# రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిపై నిరసన

*మెట్‌పల్లి, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పిలుపు మేరకు బీఆర్ఎస్ నాయకులు పట్టణంలో ధర్నా చేపట్టి, ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులకు పండించిన పంటకు రూ. 500 బోనస్ ఇవ్వాలని, ధాన్యం కొనుగోలును పూర్తి చేయాలని ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రైతులు పండించిన వరి ధాన్యం క్వింటాలుకు రూ. 500లు బోనస్ చెల్లిస్తామన్నారు. కానీ నేటికి చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా ఇచ్చిన హామీ మేరకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు రైతుల పక్షాన ఎంతటి పోరాటానికైనా బీఆర్ఎస్ సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, వైస్ ఎంపీపీ రాజేందర్ గౌడ్, కౌన్సిలర్‌లు ఒజ్జెల బుచ్చిరెడ్డి, చంద్రశేఖర్ రావు, బంగారుకాళ్ళ కిషోర్, పురుషోత్తం, మాజీ సర్పంచులు బద్దం శేఖర్‌రెడ్డి, కోరెపు రవి, బీఆర్ఎస్ నాయకులు మారు మురళీధర్‌రెడ్డి, పాలెపు రాజాగంగారాం పీఆర్, సోమిడి రఘురు, ఒజ్జెల శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, బద్దం రాజేష్, ముద్దం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# వేడుకలు వద్దు నిరుపేదలకు సహాయం చేయమంటున్న చిన్నారులు

ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పొడిశెట్టి రాజేశ్వరి (35) అంగవైకల్యం (మాటలు రావు, చెవులు వినిపించవు) తో బాధపడుతున్న విషయం టివిలలో, పేపర్లలో చూసి చలించిపోయిన సుల్తానాబాద్ మున్సిపాలిటి ద్వారాక నగర్ లో నివాసం ఉంటున్న ఏగోలపు సదయ్య గౌడ్ కూతురు జ్యోషిక, కౌశిక్ అనే చిన్నారులు గురువారం దాత సుల్తానాబాద్ శివాలయం చైర్మన్ అల్లెంకి సత్యనారాయణ దంపతుల సహాయంతో వీల్‌చైర్ అందించారు. ఈ సందర్భంగా ఆ చిన్నారులు మాట్లాడుతూ... మేము గత నాలుగు సంవత్సరాలుగా పుట్టినరోజు వేడుకలు వద్దని అలాగే డిసెంబర్ 31 వేడుకలు వద్దని చేస్తున్న కార్యక్రమాలు చూసిన సుల్తానాబాద్ శివాలయం చైర్మన్ సత్యనారాయణ భాగ్యలక్ష్మి లది గురువారం పెళ్ళి రోజు సందర్భంగా మమ్మల్ని ప్రోత్సహించి మంచి ప్రోగ్రాం చేయమని చెప్పారని, వారు కొలనూర్ గ్రామంలో ఒకరు అంగవైకల్యంతో ఇబ్బంది పడుతుందని తెలిపారు. వారు వెంటనే స్పందించి వీల్ చైర్ కొనివ్వగా గురువారం అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే చిన్న చిన్న సెలబ్రేట్స్ లకు డబ్బులు వృధా చేయకుండా నిరుపేదలకు సహాయం చేసి ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్ల శ్రీనివాస్, అల్లెంకి అరుణ్, మిర్జా అమిన్ భేగ్, బైరి రవీందర్ గౌడ్, పుల్ల సత్యనారాయణ, బండారి ఐలయ్య, ముంజాల బాబు, సాతూరి రవి, పోతుగంటి రాజు గౌడ్, మార్క శ్రీనివాస్ గౌడ్, వస్త్రం నాయక్, రాస సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలి

*గూడూరు, మే 16, ప్రభాతవార్త*

ప్రజలు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని, వాటి పేరుతో హింసలకు పాల్పడవద్దని గూడూరు ఎస్ఐ సిహెచ్ నగేష్ కోరారు. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో గురువారం రాత్రి నిర్వహించిన పోలీస్ జాగృతి కళాజాతలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో మంత్రాలు, చేతబడుల పేరుతో పరస్పర దాడులకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్నారని, ఇలాంటివి తగదని అన్నారు. అవన్నీ ఉత్తవేనని ప్రజలు వాటిని నమ్మవద్దని కోరారు. అదేవిధంగా యువత తమ బంగారు భవిశ్యత్తే లక్ష్యంగా ముందుకు సాగాలని, ఎలాంటి తప్పుడు మార్గాలను అనుసరించవద్దని కోరారు. ప్రతి ఒక్కరు విద్యావంతులుగా అభివృద్ధి చెందాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా పాఠశాలలకు పంపించాలని, వారి చేత ఎలాంటి పనులు చేయించవద్దని కోరారు. పోలీసు కళాబృందం కళాకారులు కూడా తమ పాటలు, నృత్యాల ద్వారా ఈ అంశాలపై అవగాహన కలిగించే ప్రయత్నం చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



# మోడల్ స్కూల్ ఇంటర్ ప్రవేశాలకు ధరఖాస్తుల స్వీకరణ

## ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ గ్రామంలో గల మోడల్ స్కూల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కొరకు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ తెలంగాణ మోడల్ స్కూల్ వెబ్‌సైట్ ద్వారా ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 25లోపు ఉచితంగా ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రవేశం పొందిన బాలికల కోసం ఉచిత హాస్టల్ సౌకర్యం కూడా ఉన్నదని, పదిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# వీడీసీ అధ్యక్షుడిగా శ్రీనివాస్

*మెట్‌పల్లి, ప్రభాతవార్త:*

మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా బండ శ్రీనివాస్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అన్ని కులాలకు చెందిన సభ్యులు సమావేశమై గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా తీర్మానించారు.



# ధాన్యం కొనుగోలు చేయాలని జోగాపూర్ రైతుల నిరసన

*చందుర్తి, ప్రభాతవార్త.*

వరి ధాన్యం కొనుగోలు చేయాలంటూ చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో గురువారం రైతులు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించేందుకు నెల రోజుల నుంచి సిద్ధంగా ఉంచినప్పటికీ కొనుగోలు చేయడం లేదని అన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయని, వర్షాలు కురిస్తే రైతులకు మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు. లారీలు, గన్నీ సంచుల కొరతతో ఈ పరిస్థితి ఉత్పన్నమవుతుందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మ్యాకల పర్శ రాములు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ లారీల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.



పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

### నేత్కానిగా వస్తున్న స్పెల్లింగ్ మిస్టేక్‌ను

# కేంద్ర, రాష్ట్ర కుల గెజిట్లో నేతకానిగా సరి చేయాలి

**- సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ మార్షల్**



పెద్దపల్లి, ప్రభాతవార్త.

షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతాల్లో తాతల తండ్రుల కాలం నుంచి ఎస్టీలతో మమేకమై నివసిస్తున్న ఎస్సీలకు సమాన హక్కులు కల్పించాలని సమతా సైనిక దళ్ జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డెపల్లి రాంచందర్‌ను కోరారు. గురువారం నగేష్ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్‌ను ఎన్టీపీసీ గెస్ట్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఏజెన్సీ ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో ఎస్సీలకు పుట్టిన భూమిపై హక్కులు లేక, రాజకీయ రిజర్వేషన్లు లేక, జీవో 3తో ఉద్యోగ అవకాశాలు రాక, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో ఎస్సీలు తమ తాల తండ్రుల కాలం నుంచి అక్కడే పుట్టి, అక్కడే పెరిగి అక్కడే చస్తున్నారని, అయిన రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కులు పొందడం లేదని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు ఎక్కడైనా నివసించవచ్చని, అట్టి పౌరునికి ఉండటానికి, ఇల్లు కట్టుకోవడానికి, బట్ట, తినడానికి తిండి, విద్య, వైద్యం, ఉపాధి మొదలైన సదుపాయాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాల్సి ఉందని అన్నారు. మధ్యలో 1/70 చట్టం, జీవో 3 తీసుకొచ్చి ఏజెన్సీ దళితులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 5వ, 6వ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉన్న దళితుల జీవన పరిస్థితులపై అధ్యయనం చేసి ఎస్టీలతో ఎస్సీలకు సమాన హక్కులు కలి ్పంచాలని కోరారు. దళిత గ్రామాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ దళితులకు ప్రత్యేక ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఇంత కాలం నష్టపోయిన దళితులను ఆదుకోవాలని కోరారు. దాంతోపాటు నేతకాని ఎస్సీ కులస్తులు కుల ధ్రువీకరణ పత్రం తెలంగాణ రాష్ట్ర గెజిట్లో నేత్కానిగా, కేంద్ర జాబితాలో నేతానిగా స్పెల్లింగ్ మిస్టేక్ వస్తుందని, వెంటనే స్పెల్లింగ్ మిస్టేక్ సరి చేయించి, కేంద్ర, రాష్ట్ర కుల గెజిట్లలో నేతకానిగా వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. అందుకు జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డెపల్లి రాంచందర్ సానుకూలంగా స్పందించి, వెంటనే మీ సమస్యలను కేంద్ర దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగేష్‌తోపాటు కమ్మగిరి శ్రీకాంత్ తదితరులున్నారు.

# రైతులకు 500 రూపాయలు బోనస్ వెంటనే చెల్లించాలి

**- సిఎం రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి**

**- లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతాం**

**- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పార్లమెంట్ ఎన్నికల అనంతరం 500 రూపాయలు బోనస్ ఇస్తానని ఇప్పుడు వంకలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ఒక్క మాట ఎన్నిక తరువాత ఒక్క మాట మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకే చెల్లుబాటు అవుతుందని, అన్ని రకాల వడ్లకు మద్దతు ధరతోపాటు500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిరసన కార్యక్రమం చేపట్టారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు మేరకు వరి ధాన్యాన్ని క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించి మోసం చేశారని, రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ప్రక్కన పెట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు 2500 ఇప్పటి వరకు అమలు చేయలేదని, అన్ని అమలు అయ్యే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజలు, రైతులు వెంటే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు పొన్నమనేని బాలాజీ రావు, నూనేటి సంపత్, తానిపర్తి స్రవంతి మోహన్ రావు, మహిళా నాయకురాలు దాసరి ఉషా, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, బైరెడ్డి రాంరెడ్డి, మార్కు లక్ష్మణ్, జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యడ సతీష్, పట్టణా అధ్యక్షులు రాజ్‌కుమార్, పిఏసిఎస్ చైర్మన్‌లు, వైస్ ఎంపిపిలు, గౌరవ కౌన్సెలర్లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు శుభాకాంక్షలు వెల్లువ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పుట్ట మధూకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని, దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.



# బిజెపి అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను ఆయన స్వగృహంలో పెద్దపల్లి పార్లమెంట్ ముఖ్య నాయకులు గురువారం కలిశారు. పెద్దపల్లి పార్లమెంట్‌లో గెలువబోతున్నారంటూ ఆయనకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్, రామగుండం అసెంబ్లీ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, చల్లా నారాయణ రెడ్డి తదితరులున్నారు.



## జాతీయ డెంగ్యూ దినోత్సవం



ఎలిగేడు,ప్రభాతవార్త :

మనకు కనబడని పగలు మాత్రమే కుట్టే దోమల ద్వారా వచ్చే డెంగ్యూ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎలిగేడు వైద్యాధికారి నిస్సిక్రిష్టినా అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్బో వైరస్ అనే సూక్ష్మ క్రిమి వలన వచ్చే జ్వరం తీవ్రమైన తలనిప్పి కండరాల నొప్పులు ఆకలి మందగించడం శరీరం మీద దుద్దుర్లు వాంతులు వికారం రక్తపోటు ఉన్నట్లయితే డెంగ్యూ వ్యాధిగా గుర్తించి ఆసుపత్రికి వెళ్లి ఎలిసా రక్తపరీక్షలు చేపించుకోవాలని సూచించారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డెంగ్యూ వ్యాధి బారిన పడకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నాగమణి,లక్ష్మణ్,హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వరిదేవితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వృద్ధుల సహాయార్థం 14567 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగించుకోవాలి

**- మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ దయా అరుణ**

**- ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ఘనంగా మదర్స్ డే వేడుకలు**



గోదావరిఖని, ప్రభాతవార్త.

వృద్ధుల సహాయార్థం 14567 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగించుకోవాలని మహిళా సాధికారత కేంద్ర కో ఆర్డినేటర్ దయా అరుణ మహిళలను కోరారు. గురువారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో రామగుండం మండలం వీర్లపల్లి గ్రామంలో ఉన్న ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో మదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించి, జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, స్వప్న, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్యలతో కలిసి వృద్ధులకు పండ్లు, స్నాక్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కో ఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మాతృ దినోత్సవ ప్రాముఖ్యత గురించి వారికి వివరించారు. అదేవిధంగా వృద్ధుల సంక్షేమం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 14567, మహిళల, వృద్ధుల హక్కులు, సేవలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర కృప వృద్ధాశ్రమం అధ్యక్షులు పిటి.స్వామి, గంట సత్తయ్య, జాక సత్యనారాయణ, అక్కిరెడ్డి రామంచందర్ రావు, మాధవ రెడ్డి, బట్టల సత్తయ్య, కోటగిరి వాసు, ఆశ వర్కర్ రజిత, ఆర్పి స్నేహలత, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత పాల్గొన్నారు.

# ఎన్‌డిఎ పరీక్షలో ప్రతిభ కనబర్చిన పల్లె సహస్ర

–ఘనంగా సన్మానించిన శ్రీచైతన్య డిఫెన్స్ అకాడమి యాజమాన్యం..

<u>తిమ్మాపూర్,ప్రభాత వార్త:</u>

దేశ వ్యాప్తంగా గత నెల 21 న జరిగిన ఎన్‌డిఎ పరీక్షలో మండల పరిధిలోని మహాత్మానగర్‌లో గల శ్రీచైతన్య డిఫెన్స్ అకాడమి విద్యార్థి పల్లె సహస్ర ఉత్తీర్ణత సాదించినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముద్దసాని రమేష్ రెడ్డి శాలువా,పూలబోకేతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విజయం మరేంతో మంది ఈ రంగంలో రావాలనుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు ముఖ్యంగా అమ్మాయిలకు స్పూర్తినివ్వాలని, భవిష్యత్తులో డిఫెన్స్, పారామిలటరీ రంగాల్లో మన సంస్ట నుండి మరెంతో మంది విద్యార్థులు సక్సెస్ అయి దేశ సేవలో తమవంతు కృషి అందించాలని అకాంక్షించారు. విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమార్తె చిన్న తనం నుండే అన్ని రంగాల్లో చురుకుగా పాల్గోనేదని తన యొక్క ఈసక్తిని గమనించి తమవంతు సలహాలు సూచనలు అందిస్తూ ముందుకు తీసుకవెళ్లడం జరిగిందని తెలిపారు. విద్యార్థిని సహస్ర మాట్లాడతూ నేను ఈరంగాన్ని ఎంచుకునుటకు తన



తండ్రి శ్యాంసుందర్‌రెడ్డి ఆదర్శం అన్నారు. తన తండ్రి ఇండియన్ ఆర్మీలో దాదాపు18 సంవత్సరాలు దేశం కోసం తన సేవలు అందించారని, తన తండ్రి బాటలో నడవాలని , ఆర్మీలో జాయిను అయ్యి దేశ సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్‌డిఏ పరీక్ష రాసి ఉత్తీర్ణ సాదించానని సంతోషం వ్యక్తం చేసింది. నాకు సహకరించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, శ్యాంసుందర్ రెడ్డి ,ఫిజికల్ డైరెక్టర్ మహిపాల్, డైరెక్టర్, నరేందర్ రెడ్డి, డీన్ జగన్మోహన్ రెడ్డి, ఏజియం శ్రీనివాస్ పాల్గోన్నారు.

# చొప్పదండి వార్త



## కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా పల్లపు కుమారస్వామి నియామకం

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>



మండల పరిధిలోని రెవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు కుమరస్వామిని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా తన ఎన్నికకు సహకరించిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## సామాజిక సేవలో బత్తుల భూమయ్య సేవలు మరువలేనివి

– రాష్ట్ర కో కన్వీనర్ కట్టెకోల శ్రీనివాస్‌రావు



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణానికి చెందిన బత్తుల భూమయ్య మండల విద్యాధికారిగా విధులు నిర్వర్తిస్తునే ఆయన సమాజానికి అందించిన సామాజిక సేవలు ఉమ్మడి జిల్లా స్థాయిలోనే కాదు, రాష్ట్రస్థాయిలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని కౌన్సిలర్స్ ఆఫ్ ఇండియా కన్‌ఫర్‌మేషన్ ఆఫ్ ఎస్.సి., ఎస్.టి., ఒబిసి మైనార్టీ అసోసియేషన్ రాష్ట్ర కో కన్వీనర్ కట్టెకోల శ్రీనివాసరావు అన్నారు. ఆయన వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూ ఎండపల్లి, వెల్గటూర్, ధర్మారం, బుగ్గారం మండలాల విద్యాధికారిగా విదులు నిర్వర్తించి పార్లమెంట్ ఎన్నికల విధలలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారిగా విధులు నిర్వరిస్తూ ఎండదెబ్బ తగిలి మృతి చెందడం బాధకరమని అన్నారు. ఆయన మృతి సందర్బంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన పాల్గోని మాట్లాడుతూ ఆయన అన్ని సంఘాలలో చురుకుగా పాల్గోని ఎందరికో మార్గదర్శిగా ఉన్నారని అన్నారు. బత్తుల భూమయ్య లేడని విషయాన్ని నమ్మలేక పోతున్నామని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు చొప్పదండి మండల శాఖ అద్యక్షులు కునమల్ల చంద్రయ్య, అంబేద్కర్ సంఘం అద్యక్షులు కడారి గంగరాజు, ధర్మారం మాల మహానాడు నాయకులు మంచికట్ల సత్యనారాయణ, బొడ్డు విజయ్‌కుమార్, కల్లెం నవీన్‌కుమార్, కల్లెపల్లి రత్నం, పాల్గోన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>

ముత్తారం దరియాపూర్ మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ విఎస్‌వి.రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో ఇంటర్మీటియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందేందుకు ఈ నెల 9వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఎంపిసి, బైపిసి, సిఇసి, ఎంఇసి గ్రూప్‌లలో 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. మొత్తం 160 సీట్లకు 10వ తరగతిలో పొందిన జిపిఎ ఆధారంగా కోర్సులలో ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని, ఆసక్తి గల విద్యార్థులు పదవ తరగతి పాసైన ఆన్‌లైన్ మెమో, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్టు ఫొటోలతో కాలేజీలో ఆన్‌లైన్ అప్లికేషన్ ఫారంతో దరఖాస్తు చేసుకోవాలని, మెరిట్ ప్రతిపాదికన అడ్మిషన్ ఇవ్వడంజరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ప్రతి రైతుకు మద్దతు ధర క్వింటాలుకు ఐదువందల రూపాయలు చెల్లించాలి

– మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**చొప్పదండి ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు క్వింటాలుకు మద్దతు 500 రూపాయలు చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తి కావడంతోనే సన్నపు వడ్లకే 500 రూపాయలు మద్దతు ధర ఇస్తామని మాట మార్చడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో 90% మంది రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారని ప్రతి రైతుకు మద్దతు ధర చెల్లించకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేఖ విదానాలను అయన వ్యతిరేఖంగా ఖండించారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయానికి చెరుకుని రైతులకు మద్దతు చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య



వినయ్‌కుమార్, బిఆర్‌ఎస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మినుపాల తిరుపతిరావు, వడ్లూరి శోభన్‌బాబు, గన్ను శ్రీనివాస్ రెడ్డి, గడ్డం చుక్కారెడ్డి, జవ్వాజి శేఖర్, సీపెల్లి గంగయ్య, మాడూరి శ్రీనివాస్, వడ్లూరి గంగరాజు, చీకట్ల రాజశేఖర్, నరేష్ రావణ్, మావురం మహేష్, గాండ్ల లక్ష్మణ్, పెద్దెల్లి అనిల్, పలువురు నాయకులు పాల్గోన్నారు.

## భూసారాన్ని కాపాడుకుంటే అధిక, సుస్థిర దిగుబడులు పొందవచ్చు


– రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పిల్లి కిరణ్

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>

ప్రతి రైతు తమ నేల భూసారాన్ని తెలుసుకొని, దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి, భూసారాన్ని కాపాడుకుంటూ అధిక, సుస్థిర దిగుబడులు పొందవచ్చని రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పిల్లి కిరణ్ తెలిపారు. ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో గురువారం భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పకుండా భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చని, రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి, కృషి విజ్ఞాన కేందంకు పంపిస్తే భూసార పరీక్షలు చేసి, భూ ఆరోగ్య పత్రాలు అందజేస్తామని, మట్టి నమూనాలు సేకరించిన విధానానికి 8001804016 నెంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెవికె సిబ్బంది రుద్రా వినాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అరవింద్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే విజ్జన్న

<u>ఓదెల, ప్రభాత వార్త:</u>



ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన దొడ్డిపల్లి అరవింద్ బుధవారం ఈతకు వెళ్ళి ప్రమాదవశాత్తు మరణించారు. గురువారం అరవింద్ పార్థీవ దేహానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి, కట్కూరి సమ్మిరెడ్డి, దండు రవి, రెడ్డి రజనీకాంత్, రౌతు మనోజ్, క్రాంతి వీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

<u>ఓదెల, ప్రభాత వార్త:</u>



ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు నోముల ఇంద్రారెడ్డి తండ్రి నోముల గోపాల్ రెడ్డి ఇటీవల మరణించారు. వారి పార్థీవ దేహానికి మాజీ ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బిఆర్‌ఎస్ ఆద్వర్యంలో రైతు బోనస్ కోసం ధర్నా

<u>సంస్థాన్‌నారాయణపురం, మే 16 ప్రభాతవార్త</u>

వరి ధాన్యానికి క్వింటాకులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సిఎం కేసిఆర్ పిలుపు మేరకు గురువారం నారాయణపురంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల కన్వీనర్ నర్రి నర్సింహా, సిద్దగోని శ్రీను, బోడ రాజు, తెలంగాణ భిక్షం, వీరమల్ల జంగయ్య, లక్ష్మారెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, సుర్వి యాదయ్య, పాండురంగ నాయక్, శ్రీరాముల నర్సింహా, జక్కిడి యాదిరెడ్డి, నలపరాజు స్వామి, రమేష్, శ్రీను, రాములు, వెంకటేశం, రమేష్, చంద్రశేఖర్, శ్రీను తదితరులున్నారు.

# మేడారం జాతర, లోక్ సభ ఎన్నికల్లో ములుగు పోలీసుల సక్సెస్ మంత్రం

**ప్రశాంతంగా జరిగినా లోక్ సభ ఎన్నికలు**

**ఎన్నికల విధుల్లో 1500 మంది పోలీసులు**

**నేర పరిశోధన కంటే నివారణకే ప్రాధాన్యత**

**డ్రగ్స్, బెట్టింగ్ నివారణలో ప్రత్యేక చర్యలు**

**మావోయిస్టులపై జిల్లా పోలీసు కఠిన చర్యలు**

**గుత్తికోయల్లో ఎన్నికల పట్ల విశ్వాసం పెంచిన ఎస్పీ**

*ములుగు, మే 16, ప్రభాతవార్త :*

ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ములుగు పోలీసుల సేవలు అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. గతంలో జరిగిన ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల్లో ఎలాంటి హింసాత్మక సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణలో ఎన్నికలు జరిగడంతో పోలీసుల పనితీరుకు అద్ధం పడుతుందనడంలో సందేహం లేదు. పక్కనే చత్తీస్ ఘడ్ రాష్ట్రం



ఉండటంతో మావోయిస్టుల ప్రభావం ఉంటుందని ములుగు జిల్లా ఎస్పీ ముందస్తుగానే ప్రణాళిక రూపొందించుకొని సక్సెస్ అయ్యారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ములుగు జిల్లాలో ఎన్నికలు నిర్వహించడం అనేది కఠినంగానే ఉంటుంది. ఇందుకుగాను పోలీసులు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా గ్రేహౌండ్స్,సీఆర్పీఎఫ్, స్పెషల్ పార్టీ బలగాలచే పటిష్ట భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. వీరితో పాటు అటవీశాఖ సిబ్బంది, శిక్షణ కానిస్టేబుల్స్ కలిపి సుమారు 1500 మంది సిబ్బందిని ఎన్నికల విధుల్లో వినియోగించారు. ప్రజల్లో ఎన్నికల పట్ల విశ్వాసం కలిగించేలా ప్రతి గ్రామంలో పోలీస్ సీఆర్పీఎఫ్ సిబ్బంది కలిసి ఫ్లాగ్ మార్చ్ (కవాతు) నిర్వహించారు. ఆదివాసీ గూడేలు, గ్రామాలలోకి వెళ్లి ప్రజలలో ఓట్ల పట్ల నమ్మకం కలిగించారు. అసాంఘిక శక్తులను, రౌడీ షీటర్లను ముందస్తుగానే బైండ్ ఓవర్ చేయడం, పటిష్టమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం, సమస్యలను ముందస్తుగానే అంచనా వేయడం జరిగింది. ప్రస్తుతం ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ తనదైన స్టైల్‌లో నేర పరిశోధన కంటే నేరాలు జరుగకుండానే ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నారు. డ్రగ్స్ కల్చర్, ఐపిఎల్ బెట్టింగ్ నివారణలో కూడా చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా యువత కు నిరంతరంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ, గంజాయికి బానిసలైన వారిని రిహాబిలిటేషన్ సెంటర్‌కు



పంపించి వారిలో మార్పుకు పాటుపడుతున్నారు. ములుగు జిల్లా ఎస్పీగా డా. శబరీష్ బాధ్యతలు తీసుకున్న నాటి నుండి తనదైన శైలిలో ములుగు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ముందున్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన మేడారం జాతరను విజయవంతం చేయడంలో పోలీసులు ఎంత గానో కృషి చేయగా, ప్రస్తుతం ఎంపీ ఎన్నికల్లో సైతం ఎన్నో ఒత్తిళ్లకు తలొగ్గి, నిద్ర, ఆహారాలు లేకుండా నెల రోజుల ముందు నుండే వ్యూహాత్మకంగా ప్రణాళిక రూపొందించుకొని విజయవంతం అయ్యారు. ఆంధ్ర, తెలంగాణ, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలైన ములుగు జిల్లాలో ఎన్‌కౌంటర్‌ల నేపథ్యంలో మావోలను కట్టడికి తీసుకురావడం జరిగింది. సరిహద్దులో మావోయిస్టుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వారిపై నిరంతరం నిఘా పెంచి, సమాచార సేకరణ, సానుభూతి పరుల మీద పర్యవేక్షణ చేస్తున్నారు. లొంగిపోయిన వారి విషయంలో ముందుండి వారికి సహాయం చేస్తూ ప్రభుత్వ పరంగా రావాల్సిన సహాయం అందజేస్తున్నారు. యువత మావోయిస్టుల వైపు ఆకర్షణ కాకుండా ఉండేందుకు గ్రామాలలో సదస్సులు ఏర్పాటు చేసి వారి మంచి భవిష్యత్తుకు దారి చూపెడుతున్నారు. ములుగు ఎస్పీ డా. శబారీష్ జిల్లాలో సమస్యాత్మకమైన ఐలాపూర్ గ్రామానికి వెళ్లి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి గుత్తికోయ గూడెంలో ప్రజలతో మాట్లాడి ఎన్నికల పట్ల విశ్వాసం కలిగించారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.



# మానుకోటను డెంగ్యూరహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**-ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం**

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి**

*మహబూబాబాద్,మే16,ప్రభాతవార్త*

డెంగ్యూరహిత జిల్లాగా మహబూబాబాద్‌ను తీర్చిదిద్దాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డెంగ్యూ దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని ఈ వ్యాధి ద్వారా ఒక్కోసారి మరణించే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. డెంగ్యూ వచ్చేముందు అధిక జ్వరం, దద్దుర్లు, తల, కండరాలు, కీళ్ల నొప్పులు, కొన్ని తీవ్రమైన కేసుల్లో రక్తస్రావం జరుగుతుందన్నారు. డెంగ్యూ సోకిన వ్యక్తికి అలసట, వాంతులు, వికారం ఉంటుందన్నారు. డెంగ్యూను పారద్రోలాలంటే ప్రతి ఒ క్కరు పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటితో పాటు పరిసరరాల పరిశుభ్రతో ఉంచుకోవాలన్నారు. మురికినీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమతెరలను ఉపయోగించుకోవాలన్నారు. మురికి కాలువల్లో ఆయిల్‌బాల్స్



వేయాలన్నారు. డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని వైద్యున్ని సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు. తద్వారా డెంగ్యూను జిల్లానుండి పారద్రోలవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వర్‌రావు, వైద్యులు రాంబాబు, డిప్యూటి మాస్‌మీడియా ప్రసాద్, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, సబ్‌యూనిట్ ఆఫీసర్ గోపిచంద్, ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ, సూపర్‌వైజర్ రత్నకుమారి, డిపిఎంవోలు డాక్టర్ కిరణ్‌మై, రమ్మలత, నర్మద, ఎంఎల్‌హెచ్‌పిలు దీపిక, నితిష్‌గౌడ్, సిస్టర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీని అడ్డగించిన ప్రజానీకం..!

**-ఉపాధి కోల్పోతున్నామని అడ్డుకున్న కూలీలు**

**-నియమ నిబంధనలను తుంగలో తొక్కిన క్వారీ నిర్వాహకులు..!**

*కాటారం(పలిమెల), మే 16, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన ఇసుక క్వారీలో ఇసుక క్వారీ యాజమానులు గత కొద్ది రోజులుగా మిషనరీ సహకారంతో ఇసుకను తీస్తుండగా వేచి చూసి తమ ఉపాధిని కోల్పోతున్నామనే ఆవేదనతో గురువారం ఇసుక క్వారీ వద్ద జరుగుతున్న పనులను అడ్డుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక క్వారీకి సంబంధించిన నిర్వాహకులు తమకేమి పట్టనట్లుగా యంత్రాల సహాయంతో ఇసుకను తీస్తుండగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం తమకు కల్పించిన ఉపాధిని తాము కోల్పోతున్నామనే ఉద్దేశ్యంతో వెంటనే అట్టి పనులను అడ్డుకున్నట్లు తెలిపారు. ఏదిఏమైనా కానీ మాకు కల్పించిన పనులను తామే చేసుకుంటామని, యంత్రాలతో పనులు చేస్తే తాము ఊరుకుండే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.ఇలాంటి పనులు ఇతం బహిరంగంగా జరిగినా కానీ సంబంధిత అధికారులు జనాలు తిరబడే దాకా వేచి చూడడం ఆలోచన చేసుకోవల్సిన పరిణామం. ఇంతటి నిర్లక్ష్య పూరి తంగా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులపై తక్షణమే తగు చర్యలు తీసు కోవా లని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి పనులు పునరావృతం అయితే సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు వెల్లడించారు.



## ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

*బచ్చన్నపేట, మే 16 ప్రభాతవార్త :*

వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా మండలపరిధిలోని గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఓటరు స్లిప్పులు వెంటనే పంపిణీ చేయాలని తహసీల్దార్ విశాలాక్షి సూచించారు. గురువారం ఆమె మాట్లాడుతూ మండలపరిధిలో 1995మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. బచ్చన్నపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల్లో ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొత్తం 1995ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1275మంది, మహిళలు 719మంది ఉండగా ఒకరు థర్డ్‌జెండర్ ఉన్నారని తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో భారీ విజయం ఖాయం

**ఇచ్చినమాట నిలుపుకున్న కాంగ్రెస్**

**వందరోజుల్లో ఐదు గ్యారెంటీల అమలు**

**పేదలకు అండగా కాంగ్రెస్‌పార్టీ**

**గత పదేండ్లలో బిఆర్ఎస్ చేసింది శూన్యం**

**పార్లమెంట్ ఆదివాసి కాంగ్రెస్ ఇంచార్జ్ వెంకట్‌నాయక్**

*మహబూబాబాద్,మే16,ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం నమోదు చేసుకుంటుందని టిపిసిసి ఎస్టిసెల్ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్, మహబూబాబాద్ పార్లమెంటరీ ఆదివాసి కాంగ్రెస్ ఇంచార్జ్ గుగులోతు వెంకట్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన వార్త దినపత్రిక విలేఖరితో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపుకై రాత్రినకా, పగలనకా ఎనలేని కృషిచేసిన జిల్లాపార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి వందరోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాబోయే ఆగస్టు 15నాటికి మిగిలిన గ్యారెంటి ఏకకాలంలో రైతులకు రెండులక్షల రుణమాఫి చేయనున్నట్లు తెలిపారు. గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మాలోతు కవిత జిల్లా ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. బలరాంనాయక్ గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని, దాంతోపాటు జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని నాటి అభివృద్ధి నేటి విజయానికి దోహద పడను న్నాయని అన్నారు. తెలంగాణ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడని నమ్మి అందులో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ ఓటర్లు బలరాంనాయక్ గెలిపించడానికి కృషి చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి 300సీట్లకు పైగా సాదించి కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాబోతుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని ఆదరించాలని కోరారు.

## నిరుద్యోగులకు అండగా ఉంటా

**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను ఆదరించండి**

**-ఎమ్మెల్సీ స్వతంత్ర్య అభ్యర్థి అశోక్‌కుమార్**

*మహబూబాబాద్,మే16,ప్రభాతవార్త*



నిరుద్యోగులకు నేను ఎల్లప్పుడు అండగా ఉంటానని వరంగల్, నల్గొండ, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల స్వతంత్ర్య అభ్యర్థి పాలకుర్తి అశోక్ కుమార్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక అంబే ద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ త్వరలో జరుగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు తనను గెలిపిస్తే ప్రతిక్షణం నిరుద్యోగులకై పోరాడుతానన్నారు. గత ప్రభుత్వంలో నిరు ద్యోగులకు తీవ్ర నిరాశ ఎదురైందని అనేక పేపర్లు లీకేజి కావడంతో నిరు ద్యోగులు మనస్తా పానికి గురయ్యారన్నారు. తక్షణమే 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 27న జరుగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో 18నెంబర్ మీద మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలి





ః మాజీ సీఎల్పీ నేత జానా, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

***హాలియా, ప్రభాతవార్త, మే 16ః***

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండ, ఖమ్మం, వరంల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికు సంబంధించి నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియాలోని లక్ష్మినర్సింహాగార్డెన్స్ లో పట్టభద్రుల సన్నాహాక సమావేశాన్ని తీన్మార్ మల్లన్నతో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్‌మల్లన్నకు పట్టభద్రులందరూ అండగా ఉండాలని, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు ఎలాగైతే పనిచేశారో తీన్మార్ మల్లన్న విజయం కోసం అదే విధంగా కృషి చేయాలన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశ నిర్దేశం చేశారు. అనంతరం తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం పోరాడితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తనపై అక్రమకేసులు పెట్టిందని అయినా తలవంచలేదన్నారు. జైలుకు పంపితే కుటుంబానికి, సమాజానికి దూరంగా ఉన్నా బెదరలేదన్నారు. గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కబ్జాలు, అక్రమ సంపాదన తప్ప నిరుద్యోగులు, ఉద్యోగుల బాధలు తెలియవన్నారు. 317 జీవో ద్వారా ఉద్యోగులకు ఇబ్బందులు కలిగాయని వాటిని సరిచేస్తామన్నారు. తన గెలుపుకు ప్రతి ఒక్కరూ కృసి చేయాలని కోరారు. అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్‌నాయక్,యడవల్లి రంగసాయిరెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, మేరెడ్డి వెంకట రాహుల్‌రెడ్డి, రావుల చినబిక్షం, శంకర్‌నాయక్, యడవల్లి అనుపమ నరేందర్‌రెడ్డి, అన్నపూర్ణ, చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, అబ్బిడి కృష్ణారెడ్డి, రామేశ్వరీ, భారతిభాస్కర్‌నాయక్, అంగోతు భాస్కర్ నాయక్, అంగోతు భగవాన్‌నాయక్, అనుముల పాండమ్మ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తప్పిన పెను ప్రమాదం..

### లారీ-మోటార్ సైకిల్ ఢీ దగ్ధమైన మోటార్ సైకిల్

### భర్తకు తీవ్ర గాయాలు, భార్యకు స్వల్ప గాయాలు



**చౌటుప్పల్, మే 16 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం తూఫ్రాన్‌పేట గ్రామ శివారులో గురువారం పెను ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రాకు కలిక శ్రీనివాస్(59), అతడి భార్య విజయలక్ష్మీ(48)లు హైద్రాబాద్ ఓల్డ్ సిటీలోని రక్షాపురం కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇటీవల ఆంధ్రాలో జరిగిన సార్వరతిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు మోటార్ సైకిల్‌పై వెళ్లి తిరుగు ప్రయాణంలో గురువారం ఉదయం తూఫ్రాన్‌పేట సమీపంలోకి రాగానే లారీని ఓవర్ టేక్ చేస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో మోటార్ సైకిల్ రోడ్డుపై పడిపోయింది. మోటార్ సైకిల్‌పై ఉన్న భార్య, భర్తలు ఇరువురు పక్కకు పడటంతో పెను ప్రమాదం తప్పింది. లారీ కింద పడిన మోటార్ సైకిల్‌ను లారీ కొద్ది దూరం ఈడ్డుకుంటూ వెళ్లడంతో మోటార్ సైకిల్ పెట్రోల్ ట్యాంకు నుంచి లీకైన పెట్రోల్‌తో ఒక్క సారిగా మంటలు చెలరేగి మోటార్ సైకిల్ పూర్తిగా దగ్ధమైంది. రోడ్డు పక్కన పడిపోయిన శ్రీనివాస్ రెండు కాళ్లు ఇరిగిపోగా, విజయలక్ష్మీకి స్వప్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో హైద్రాబాద్‌కు తరలించారు. ఈ మేరకు గాయపడిన శ్రీనివాస్ కుమారుడు అవినాష్ ఫిర్యాదు మేరకు సిఐ అశోక్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు బోనస్ కోసం ధర్నా

***సంస్థాన్‌నారాయణపురం, మే 16 ప్రభాతవార్త***



వరి ధాన్యానికి క్వీంటాకులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సిఎం కేసిఆర్ పిలుపు మేరకు గురువారం నారాయణపురంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ నర్రి నర్సింహా, సిద్దగోని శ్రీను, బోడ రాజు, తెలంగాణ భిక్షం, వీరమల్ల జంగయ్య, లక్ష్మారెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, సుర్వి యాదయ్య, పాండురంగ నాయక్, శ్రీరాముల నర్సింహా, జక్కిడి యాదిరెడ్డి, నలపరాజు స్వామి, రమేష్, శ్రీను, రాములు, వెంకటేశం, రమేష్, చంద్రశేఖర్, శ్రీను తదితరులున్నారు.

# తోటి ఫోటో గ్రాఫర్‌కు ఆర్థిక సహాయం అందజేత

***చిట్యాల, మే 16, ప్రభాతవార్త:***

చిట్యాల మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుడు మునగాల శ్రీకాంత్ ఇటీవల ప్రమాదవశాత్తు తన ఎడమ కంటికి గాయం అయ్యి ఆపరేషన్ జరిగి గత కొన్ని నెలలుగా ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. వైద్య ఖర్చులకు గాను మండల అసోసియేషన్ సభ్యులు రూ. 25,500 శ్రీకాంత్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ళ బయ్యన్న, జిల్లా సహాయ కార్యదర్శి ముప్ప సుఖేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఆవుల ఆనంద్, మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్‌రెడ్డి, కుటుంబ భరోసా ఇంచార్జి దేశబోయిన సైదులు, దుడ్డు చంద్రం, గాలి యాదగిరి, భయ్యా రవి, జటంగి శేఖర్, అవిశెట్టి మల్లేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుదాఘాతానికి గుర్రై ఇల్లు దగ్ధం

***బీబీనగర్, మే 16 ప్రభాతవార్త***

బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో దంతూరి ఆంజనేయులు



-బాలమణి ఇంట్లో బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న ఫ్రిజ్ పేలి ఇంట్లో ఉన్న సామాగ్రి, పర్పులు, బియ్యం, బీరువా కాలిపోయాయి. దీంతో నిత్యావసర సరుకులు, బట్టలు మహిళా సంఘంకు సంబంధించిన డబ్బులు రూ.25 వేలు పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచు గడ్డం బాల్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని కటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి మనోధైర్యం ఇచ్చి తనవంతు సహాయంగా సమకూర్చిన నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్‌గౌడ్, గీత పారిశ్రామిక అధ్యక్షులు వనం శ్రీశైలం, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్, ముష్కే జైపాల్, జాన సత్యనారాయణ, మాధవచారి, ఈసారపు రవి, రాగుల నర్సింహాగౌడ్ తదితరులున్నారు.

# బెలిదె అశోక్ మరణం కాంగ్రెస్‌కు తీరనిలోటు

***సంస్థాన్‌నారాయణపురం, మే 16 ప్రభాతవార్త***



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెలిదె అశోక్ మృతి పార్టీకి తీరనిలోటని పలువురు నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకయులు అశోక్ మృతదేహంపై గురువారం కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం రవి, మాజీ ఎంపిటిసి బెల్లంకొండ శంకరయ్య, మాజీ సర్పంచు గడ్డం శంకరయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మణ్, రవి, వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులున్నారు.

# ప్రేమేందర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - ఈటెల

***నార్కట్‌పల్లి, మే 16 ప్రభాతవార్త***



ఈ నెల 27న జరగబోవు వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజి మంత్రి వర్యులు ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక స మావేశానికి ఆయన ప్రేమేందర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. ఈ సందర్భంగా మండల నాయకులు బెక్కంటి గణేష్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి యువతకు పూర్తి అవగాహన కల్పించి ప్రేమేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఈటెల ఎన్నికల సందర్భంగా కీలకమైన విషయాలపై నాయకులకు తగు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# గూడూరు నిఖిల్‌రెడ్డిని ప్రశంసించిన సిఎం రేవంత్‌రెడ్డి

***బీబీనగర్, మే 16 ప్రభాతవార్త***



శాసన సభ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల సందర్భం గా కాంగ్రెస్ పార్టీ వివిధ రాష్ట్రాల్లో చేస్తున్న కార్యక్రమాలు, అమలు పర్చుతున్న సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పంచుకుంటూ, అటు కేంద్రంలో బిజెపి పార్టీ, ఇటు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అనైతిక పాలనను ఎండగడుతూ పార్టీ గెలుపు కోసం నిరంతరం కష్టపడుతున్న రాష్ట్ర యువజన నాయకులు గూడూరు నిఖిల్‌రెడ్డిని సిఎం రేవంత్‌రెడ్డి ప్రశంస్సించారు. గురువారం హోటల్ దాస్పల్లాలో జరిగిన సోషల్ మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బిజెపిలో భారీ చేరికలు

*నార్కట్‌పల్లి, మే 16 (ప్రభాతవార్త)*

భారతీయ జనతాపార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంపట్ల ఆకర్షితులై బిజెపిలో భారీగా చేరికలు జరుగుతున్నాయని మాజి మంత్రివర్యులు ఈటెల రాజేందర్ అన్నారు.నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన గురువారం మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిల సమక్షంలో మండలంలోని ఔరవాణి గ్రామ సర్పంచ్ రూపాని సత్యనారాయణతో పాటు 50 మంది యువకులు బిజెపిలో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ మోదీ నాయకత్వంలో ఎంతో ముందుచూపుతో చేస్తున్న కార్యక్రమాలు దేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెడుతాయని అన్నారు. ప్రతీ ఒక్కరూ ముఖ్యంగా విద్యావంతులు తమ తోటివారికి మోదీ దార్శనికత బోధపడేలా అవగాన అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డా॥నాగం వర్షిత్ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, నాయకులు పనస ఉపేందర్, బెక్కంటి గణేష్, పంజాల భరత్ తదితరులు పాల్గొన్నారు.



# బూర నర్సయ్య నాయకత్వంలోనే నియోజకవర్గ అభివృద్ధి

*నార్కట్‌పల్లి, మే 16 (ప్రభాతవార్త)*



బూర నర్సయ్య గౌడ్ నాయకత్వంలో బిజెపి అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతోనే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందు తుందని ఆ పార్టీ నాయకులు బెక్కంటి గణేష్ అన్నారు.గురువారం మండలం లోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కెనపల్లి యాదయ్య బిజెపిలో చేరారు.ఆయనకు పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించిన గణేష్ మాట్లాడుతూ జూన్ 4న బూర నర్సయ్య అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు.కార్యక్రమంలో అక్కెనపల్లి సత్తయ్య, మిడిదొడ్డి లింగస్వామి, కావటి సత్తయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆహార సంస్థ నూతన ఉద్యోగులకు క్షేత్రస్థాయి శిక్షణ

*నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి, మే 16:*



భారత ఆహార సంస్థ నల్గొండ కార్యాలయంలో నూతనంగా ఉద్యోగంలో చేరిన వారికి మొదట విడతగా ఏడుగురిని సంస్థ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి శిక్షణకు గురువారం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సుశీల్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ నూతన బ్యాచ్ వారికి రెండు వారాల పాటు సంస్థ యొక్క ప్రధాన విభాగాలైన ప్రోక్యూర్మెంట్, స్టోరేజ్, కాంట్రాక్ట్స్ వంటి వాటితో పాటు ఇతర విభాగాల గురించి సమగ్ర అవగాహన పొందే విధంగా శిక్షణ ఇస్తారని, అదే విధంగా సంస్థ గోదాముల్లో నాణ్యత నియంత్రణ, డిపో కార్యక్రమాల గురించి కూడా అవగాహన కల్పిస్తారని అన్నారు.శిక్షణార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పెరుగుతున్న సాంకేతికత వాడకాన్ని మరింత ఆకలింపు చేసుకుని తద్వారా సంస్థ పురోగతికి తోడ్పడాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, ఉద్యోగులు అజయ్, ముకేష్, లచిరాం, గిరిష్మ, పాల్, లక్ష్మిపార్వతి, లలిత, యూనియన్ ప్రతినిధి సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన నాయకులు

*నార్కట్‌పల్లి, మే 16 (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొరివి శివరా ం గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలి పారు. నియోజకవర్గ అభివృద్ధికి సహ కరించాలని కోరారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో అగ్రశ్రేణిలో ఉందని ఎంతో మంది యువ నాయకులకు ఆయన ప్రేరణ అని అన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

...వరికుప్పల వెంకట్ రాములు



**చింతపల్లి,16మే.ప్రభాతవార్త:** చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామానికి చెందిన నారిమళ్ల నాగార్జున అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబ సభ్యులను గురువారం ప్రముఖ వ్యాపారవేత్త,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వరికుప్పల వెంకట్ రాములు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుని కటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. వారి వెంట శేఖర్, కొండలు, ఐరగోటి శివ, కుర్మేటి ప్రశాంత్, వరికుప్పల రాజశేఖర్, మల్ల జంగయ్య, వరికుప్పల రమేష్, ఈద కిష్టఫర్, ఎస్‌కె జానీ, వరికుప్పల ఆంజనేయులు,నారిమళ్ల సుందరయ్య, వరికుప్పల శివ, నారిమళ్ల కిష్టమ్మ,తదితరులు ఉన్నారు.

# స్వయం ఉపాధితో వినియోగదారుల మన్ననలను పొందాలి

*నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:*

పట్టణంలోని మిర్యాలగూడ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస సూపర్ మార్కెట్‌ను గురువారం మార్కెట్ కమిటి చైర్మన్ జూకూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అవసరమైన సరుకులను నాణ్యతతో వినియోగదారులకు అందించాలన్నారు. యువత స్వయం ఉపాధి పొంది తాము చేసిన వ్యాపారం ద్వారా సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చింతకుంట రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కిన్నెర అంజి, లోడింగ్ వెంకన్న, సూపర్ మార్కెట్ నిర్వాహకులు శరత్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, వల్లపు రెడ్డి దామోదర్‌రెడ్డి, వంగాల యాదగిరి రెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఇబ్రహీం, ఐదవ వార్డు కౌన్సిలర్ పుణ్య గణేష్ శంకర్ పాల్గొన్నారు.



# నిరుద్యోగ సమస్యకు సరైన పరిష్కారం చూపాలి

*నార్కట్‌పల్లి, మే 16 (ప్రభాతవార్త)*



రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న ముఖ్యమైనటువంటి నిరుద్యోగ సమస్యకు వెంటనే తగు పరిష్కారాలను చూపి వారికి మానసిక ధైర్యాన్ని కలిగించాలని నకిరేకల్ నియోజకవర్గం నార్కట్‌పల్లి మండల టిపిసిసి సోషల్ మీడియా కొఆర్డినేటర్ పులిజాల రవికుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.గురువారం హైద్రాబాదులోని హోటల్ దస్పల్లాలో తమ అభిమాన నాయకుడు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నిరుద్యోగుల సమస్యపై దృష్టి పెట్టాలని కోరారు.

# మర్రిగూడలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం

...అతలాకుతలమైన పరిసర ప్రాంతాలు

*మర్రిగూడ,16మే.ప్రభాతవార్త:*

మర్రిగూడ మండలంలో గురువారం రాత్రి 7నుండి 8 గంటల సమయంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షంతో పరిసర ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. మూగజీవాలు,రైతన్నలు గ్రామాలకు చేరకముందే ఊహించని రీతిలో మెరుపులు ఉరుములతో కూడిన భారీ వర్షం కురవడంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు.దీనికి తోడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో ఎటూ తోచని స్థితిలో గ్రామాలకు చేరుతున్న రైతులు పిడుగులు పడుతాయేమోనని,చెట్లు కూలి మీద పడతాయేమోనని బిక్కుబిక్కుమంటూ తడుస్తూ ఇండ్లకు చేరారు. కృతిక కార్తెవలన ఒకవైపు మండుటెండలు, మరోవైపు ఊహించని రీతిలో భయానకంగా భారీ వర్షం కురుస్తుండటంతో పరిస్థితి అతలాకుతలంగా కనిపించింది.ఏది ఏమైనా వర్షాకాలం మున్ముందు వస్తుందా అన్న ఆశలతో రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నర్సింగ్ గిరి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*హాలియా, ప్రభాతవార్త, మే 16:*

అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన నర్సింగ్ గిరి ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి కింద పడి చనిపోవడంతో కుటుంబ సభ్యులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి 5వేలు, మన్నెం రంజిత్‌యాదవ్ యువసేన ఆధ్వర్యంలో 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. నిరుపేద అయిన గిరి కల్లు గీసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. జుప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కింద పడి మరణించడంతో చేతికొచ్చిన తమ్ముడు అకస్మాత్తుగా మృతి చెందడంతో ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యడవల్లి దిలీప్‌రెడిన, బుర్రి రాంరెడ్డి, కూన్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం, ఇస్రం లింగస్వామి, గజ్జల శివానందరెడ్డి, పాలోజు రమేష్‌చారి, గజ్జల నాగార్జునరెడ్డి, సజ్జన్, రామకృష్ణారెడ్డి, కాట్నం సతీష్‌గౌడ్, కాట్నం భాస్కర్, నాగరాజు, లింగయ్య, సైదులు, కొండల్, శివ, వినోద్, బ్రహ్మచారి, శేఖర్, మామిడి జానయ్య, కాట్నం శేఖర్, క్రాంతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు తోడ్పాటు

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**- ఆన్ లైన్ సోషల్ మీడియాల ద్వారా అనేక వ్యాపారాలు విస్తరించాలి**

**- నూతన ఆలోచనలతో ప్రణాళికబద్ధంగా వ్యాపార యూనిట్ల ఏర్పాటు కృషి**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు అధికారులు సంపూర్ణ తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్‌లో స్వయం సహాయ సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్యలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఆలోచనతో మహిళలు వివిధ రకాల వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తరుపన సంపూర్ణ సహకారం అందజేయాలని, నూతన వ్యాపారాలు ప్రారంభించేలా మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అదికారులను కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయ సంఘాలకు బ్యాంకుల ద్వారా అందించే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని వాటితో వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ప్రగతి సాధించే దిశగా మహిళలకు అవసరమైన శిక్షణ అందించాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలలో ప్రస్తుతం మహిళల స్థితి ముందుస్తుగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. మహిళలు ప్రస్తుతం చేసున్న పని వారికి ఉన్న నైపుణ్యాలు వారి అస్తకి ప్రకారం వివిధ రంగాల కింద మహిళలను విభజించి ప్రారంభించే విధంగా చూడాలని తెలిపారు. ప్రస్తుతం అన్ లైన్ సోషల్ మీడియా ద్వారా అనేక వ్యాపారాలు విస్తరించే అవకాశం, వివిధ రకాల సర్వీసులు అందించే అవకాశం, ఉన్నందన వీటిని సైతం మహిళలు వినియోగించుకునేల చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మహిళ సంఘానికి అందించే బ్యాంకు రుణాలు, ప్రభుత్వాలు ఔత్సాహిక వేత్తలకు అందించే సబ్సిడీల గురించి వివరించి వాటిని మహిళలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రస్తుత మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న వ్యాపార అవకాశాలు ఉపాధి మార్గాల సంబంధిత అదికారులకు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అహార పరిశ్రమ పచ్చల్లు, అగర్బఉత్తులు, ప్లాసిక్ ప్రత్యామ్నాయ బట్ట సంచులు తయారి మొదలగు వ్యాపార అంశాలు ఉపాధి అవకాశాల గురించి అధికారులు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతమి, రాష్ట్ర మెప్మా కోర్డినేటర్ పద్మ, ప్రమోద్, శరత్, మున్సిపల్ కమిషనర్ లావణ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గాలివాన.. వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం



**సిరిసిల్ల టౌన్, మే 16, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో గాలివాన వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. గురువారం సాయంత్రం కురిసిన వర్షంతో పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. గాలివానతో కూడిన వర్షంతో అనంతనగర్, పద్మనగర్, అశోక్‌నగర్, కరీంనగర్ రోడ్డు, పాతబస్టాండ్ తదితర ప్రాంతాలు నీటితో నిండి పోయాయి. పాతబస్టాండ్ అనంతనగర్ వద్ద రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. పాతబస్టాండ్, కరీంనగర్ రోడ్డులో మురికి కాలువలు నిండి రోడ్లపై వరద నీరు ప్రవహించింది.

# 17న విత్తనాలు ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 17న విత్తనాలు ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పావు చేస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం 3గంటలకు వ్యవసాయ శాఖ పోలీసు శాఖ సంయుక్తంగా విత్తనాలు, ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో రాబోయే వాన కాలంలో వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలు విత్తన ఎరువుల నిల్వలో గురించి చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పోలీసు శాఖ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, ఆధీకృత పురుగుల మందులు, ఎరువుల విత్తన డీలర్లు పాల్గొనాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాఠశాల పనులు నాణ్యత లోపం లేకుండా పూర్తి చేయాలి

**- అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలోని ప్రాథమిక అమ్మ ఆదర్శ పాఠశాలను అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ రానున్న విద్యాసంవత్సరం, పాఠశాలలు ప్రారంబానికి ముందే మిగిలిన పనులను నాణ్యత లోపం లేకుండా చేయాలని సంబందిత అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో యంపీడిఓ విజయ్‌కుమార్, తహాసీల్దార్ కనకయ్య, మండల పంచాయతీ అధికారి కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, విఓ అద్యక్షురాలు తదితరులు పాల్గోన్నారు.

# ఇంటి పరిసరాల ప్రాంతాలలో నీటి నిల్వ ఉంచరాదు

**- డీఎంహెచ్‌వో సుమాన్ మోహన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** డెంగ్యూ జర్వం రాకుండా తగు జాగ్రతలు తీసుకోవలని డిఎంహెచ్‌వో సుమాన్ మోహన్ అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకోని జిల్లా కేంద్రంలోని పిఎస్ నగర్‌లో ర్యాలీని డిఎంహెచ్‌వో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో మాట్లాడుతూ వ్యక్తిగతముగా కుటుంబ పరముగా తీసుకోవాల్సిన చర్యలు ఇట్టి పరిసరాలలో మీరు నీరు నిలువ ఉండే ప్రదేశాలను గుర్తించాలని వాటిని తోలగించాలని అన్నారు. పనికిరాని పాత టైర్లు పగిలన కుండాలు, బకెట్లు తోట్లు, కొబ్బరి బోండాలను ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలని అన్నారు. సెప్టిక్ ట్యాంక్ల గాలి గొట్టలకు నైలాను జాలిని కట్టుకోవాలని అన్నారు. ఇంటికి కిటికిలకు గుమ్మాలకు జాలి అమర్చాలని అన్నారు. దోమాల కుట్టకుండా దోమ తెరలను వాడాలని అన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని అన్నారు. మురకి కాలువలో ఎప్పుడు నీరు పారేటట్లు చూసుకోవాలని ఒక వేళ నీరు నిల్వ ఉన్నట్లయితే కిరసనాయిల్ గాని కాలిన ఆయిల్ గాని చల్లవలెను కూలర్లు పాతటైర్లు డబ్బాలు కొబ్బరి చిప్పలు, ప్లాసిక్ కప్పులు పనికి రాని ప్రాంతలు ఇంటి పరిసరాలలో ఉంటే వాటిని నాశనం చేయండి నీరు ఉన్న ప్రాంతంలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. ప్రతి మంగ, శుక్రవారం డ్రైడేగా పొడి దినముగా పాటించి నీటి నిలువలు అన్ని శుభ్రపరిచి అరబెట్టి తిరిగి నింపుకోవాలి దోమలు పుట్టకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత, నయిమ్ జాన్, లక్ష్మి, ఉమాదేవి, బాలయ్య, మోహన్, భూమయ్య, వాణి, అశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో బిఆర్ఎస్ రాస్తారోకో

**- రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**






**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు మోసపూరిత విధానాలను నిరసిస్తూ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గురువారం రాజీవ్ రహదారి గోదావరిఖనిలోని టి జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు వడ్లకు క్వింటాల్‌కు 500 బోనస్ ఇస్తామని చెప్పి ఎన్నికలు అయిపోయాక సన్నపు వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రైతులను మోసం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 90శాతం దొడ్డు వడ్లు ఉంటాయి కాబట్టి రైతులను మోసం చేసే విధానాలను ఎన్నికల తర్వాత అవలంబిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని, వెంటనే దొడ్డు వడ్లకు కూడా క్వింటాల్‌కు 50 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా రాస్తారోకోతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు అక్కడికి చేరుకొని, నిరసన చేపడుతున్న వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# పూజశ్రీకి అరుదైన అవకాశం

**- జపాన్ సకూర అంతర్జాతీయ వైజ్ఞానిక కార్యక్రమానికి ఎంపిక - డీఈఓ మాధవి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** 9వ జాతీయ ఇన్‌స్పైర్ అవార్డుల పోటీల్లో సత్తా చాటిన జిల్లా పేరును ఇప్పటికే ఇనుమడింపజేసిన జిల్లా విద్యార్థినికి మరో అరుదైన అవకాశం లభించింది. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అల్ఫోర్స్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినీ ముస్త్యాల పూజశ్రీ మే 19 నుంచి 25వ తేదీ వరకు జపాన్ రాజధాని టోక్యో వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సకూర కార్యక్రమంలో పాల్గొనాలని ఈ మేరకు కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ నుంచి విద్యార్థినీకి ఆహ్వానం అందిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి తెలిపారు. 2022 సెప్టెంబర్ 14 నుంచి 16 వరకు ఢిల్లీలో జరిగిన 9వ జాతీయ ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనలో రాణించి, కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు డిఈఓ పేర్కొన్నారు. అలాగే గత ఏడాది ఏప్రిల్ 10 నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ఫైన్ కార్యక్రమంలో పాల్గొని నేరుగా రాష్ట్రపతికి తాను రూపొందించిన 'యాక్సిల్ కెమెరా పర్ స్కూల్ బస్' చక్కగా వివరించి సత్తా చాటినట్లు తెలిపారు. జపాన్ సకూర అంతర్జాతీయ వైజ్ఞానిక కార్యక్రమానికి గత ఏడాది నవంబర్ మాసంలో జిల్లాకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందనాపూర్ పదవ తరగతి విద్యార్థినీ దాసరి హర్షిత ఇప్పటికే ఈ సకూర కార్యక్రమంలో పాల్గొనగా, ఈ సంవత్సరంలోపు మరో విద్యార్థినీకి అరుదైన అవకాశం పూజశ్రీకి లభించడం పట్ల విద్యార్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సకూరకు జిల్లా నుంచి విద్యార్థి ఎంపిక కావడం పట్ల పూజశ్రీని, అలాగే ప్రోత్సహించిన గైడ్ టీచర్‌ను డిఈఓ డి.మాధవి, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావులు గురువారం ఒక ప్రకటనలో అభినందించారు.

